# నల్గొండ వార్త

నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 14, మే 2026 | 16 పేజీలు






2లో...

## ఒక్కో మిల్లు రోజుకు పది లారీలు దిగుమతి చేయాలి

### కలెక్టర్ చంద్ర శేఖర్

మిర్యాలగూడ, మే 13 ప్రభాతవార్త

రైస్ మిల్లర్లు ధాన్యం లారీల దిగుమతిలో వేగం పెంచాలని, ఒక్కో మిల్లు రోజుకు కనీసం పది లారీలకు తగ్గకుండా ధాన్యం ఆన్ లోడింగ్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్ ఆదేశించారు. బుధవారం మిర్యాలగూడలోని వైష్ణవి రైస్ మిల్లును






# ఇంటర్ ప్రవేశాలపై.. ఫోకస్

- ప్రచారంలో నిమగ్నమైన లెక్చరర్లు
- వచ్చే విద్యా సంవత్సరం మధ్యాహ్నం భోజనం అమలు
- విద్యార్థుల సంఖ్య పెంపునకు చర్యలు
- అడ్మిషన్స్ షెడ్యూల్ ప్రకటించిన ప్రభుత్వం
- జూన్ 30న ముగియనున్న మొదటి విడత అడ్మిషన్స్
- జూన్ 1న జూనియర్ కళాశాలలు పున ప్రారంభం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : ప్రభుత్వ జూనియర్ కళాశాల లను బలోపేతం చేసేందు కు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గత రెండు సంవత్సరాలుగా ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలో నూతన సంస్క రణలను ప్రవేశపెట్టి అమ లు చేశారు. లెక్చరర్లకు, విద్యార్థులకు ముఖ గుర్తింపు పద్ధతిని అమలు చేశారు. విద్యా ర్థులు క్రమం తప్పకుండా కళాశాలలకు హా జరయ్యేలా ఎఫ్ఆర్ఎస్ ఉపయోగపడింది. అదేవిధంగా ప్రత్యేక తరగతులను కూడా నిర్వహించారు. ప్రభుత్వ కాలేజీల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచారు. తల్లిదండ్రుల సమావేశాలను నిర్వహించి విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హా జరుకావాలని ప్రధాన ఆచార్యులు, లెక్చరర్లు తల్లిదండ్రులకు సూచించారు. రెగ్యులర్గా తరగతులకు హా జరుకాని విద్యార్థులను గుర్తించి తల్లిదండ్రులకు సమాచారం అందజేసి కారణాలను తెలియజేయాలని సూచించారు. ఈ క్రమంలో విద్యార్థులు తరగతులకు క్రమం తప్పకుండా హా జరు కావడంతో విద్యార్థులు మంచిగా చదువుకోవడంతో ఉత్తీర్ణత శాతం కూడా పెరిగింది. దీంతో 202627 విద్యా సంవత్సరంలో కూడా విద్యార్థుల సంఖ్య పెంపుతో పాటు ఉత్తీర్ణత శాతాన్ని మరింత పెంచేలా ఇప్పటినుంచే ఇంటర్ అధికారులు చర్యలు చేపట్టారు. వచ్చే విద్యా సంవత్సరం జూన్ 1న ప్రారంభ మవుతుంది. ఈ క్రమంలో ఇప్పటికే



2వ పేజీలో..




2 లో..

# అభివృద్ధికి పునాది విద్య

- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలి
- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త మే 13

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నల్గొండ టిటిడిసి లో నియోజకవర్గ స్థాయి సర్పంచులు, కార్పొరేటర్లు మరియు ప్రజాప్రతినిధులకు విద్యపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడైతే విద్య ఉంటుందో అక్కడ అభివృద్ధి జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో 8 శాతం విద్య కోసం కేటాయిస్తున్నదని తెలిపారు. ప్రతి సర్పంచ్, కార్పొరేటర్ నెలకు కనీసం ఒకసారి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యా బోధన, మౌలిక వసతులపై పర్యవేక్షణ చేయాలని సూచించారు.రాష్ట్రంలో 23 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 19 లక్షల మంది విద్యార్థులు చదువుతుండగా, 12 వేల ప్రైవేట్ పాఠశాలల్లో 39 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు.



# ఉద్యోగం వదిలి.. ఉద్యమ బాటలోకి

- గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమాల్లో చురుకైన పాత్ర
- నాటి తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు, తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు

సూర్యాపేట బ్యూరో, ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకొని తెలంగాణ ఉద్యమం కోసం ప్రజా పోరాటాల్లో కొనసాగిన ఉద్యమ నాయకుడు,తెలంగాణ

2వ పేజీలో..

# ఖరీఫ్ పంటలకు పెరిగిన మద్దతు ధరలు

- రైతాంగానికి కేంద్రం భారీ ఊరట
- వరి నుంచి పత్తి వరకు అన్ని ప్రధాన పంటలకు ఎంఎస్పీ పెంపు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

వ్యవసాయ రైతాంగానికి కేంద్ర ప్రభుత్వం కీలక శుభవార్త అందించింది. 202627 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి ప్రధాన పంటల కనీస మద్దతు ధరలను (ఎంఎస్పీ) కేంద్ర కేబినెట్ ఆమోదించింది. వరి, పత్తి, కందులు, వేరుశెనగ, సోయాబీన్ సహా అన్ని ప్రధాన ఖరీఫ్ పంటలకు గణనీయంగా ధరలు పెంచుతూ రైతులకు ఆర్థిక భరోసా కల్పించే నిర్ణయం తీసుకుంది. ఉత్పత్తి వ్యయంపై కనీసం 50 శాతం లాభం వచ్చేలా ధరలను నిర్ణయించినట్లు కేంద్రం వెల్లడించింది. 2లో..

## ఇంటర్ ప్రవేశాలపై ఫోకస్

### మొదటి పేజీ తరువాయి..

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న లెక్చరర్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రచారాన్ని ప్రారంభించారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల వివరాలను సేకరించి ఫోన్ నెంబర్లు తీసుకొని ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ కాలేజీల్లో జాయిన్ కావాలని తల్లిదండ్రులకు, విద్యార్థులకు సూచిస్తున్నారు. గత సంవత్సరం సాధించిన ఫలితాలు, జూనియర్ కాలేజీల్లో ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కోర్సుల వివరాలు, ప్రత్యేక తరగతుల నిర్వహణ, సౌకర్యాల కల్పన, ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన తదితర అంశాలను విద్యార్థులకు వివరిస్తూ ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చేరేలా లెక్చరర్ లు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఒకవైపు ఇంటర్మీడియట్ అడ్వాన్సుడ్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతున్నప్పటికీ మరోవైపు అడ్మిషన్స్ పై లెక్చరర్లు ఫోకస్ పెట్టారు. సప్లిమెంటరీ పరీక్షల విధుల్లో కొందరు లెక్చరర్లు ఉండగా మరికొందరు అడ్మిషన్ల పెంపు నిమిత్తం ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. గత సంవత్సరం వచ్చిన ఫలితాలకు సంబంధించి కరపత్రాలను ప్రచురించి ప్రచారం చేస్తున్నారు. అంతేకాకుండా వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యంగా విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ పథకంతో సత్ఫలితాలు వస్తున్నాయి. దీంతో ఇంటర్మీడియట్ స్థాయిలో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేసి కాలేజీల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వము ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 33 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 8, నల్లగొండ జిల్లాలో 15, యాదాద్రి భువనగిరి జిల్లాలో 10 జూనియర్ కాలేజీలు ఉన్నాయి. ఆయా కాలేజీల్లో లెక్చరర్లు అడ్మిషన్లపై ఫోకస్ పెట్టారు. ప్రభుత్వం అడ్మిషన్స్ షెడ్యూల్ కూడా ప్రకటించింది. ముందుగా ఇంటర్మీడియట్ బోర్డును ఎస్ఎస్సి బోర్డులో విలీనం చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ షెడ్యూల్ కూడా ఆలస్యంగా బోర్డు అధికారులు ప్రకటించారు. కానీ ఇంటర్ బోర్డును ఎస్ఎస్సి బోర్డులో విలీనం చేయటానికి పలు సాంకేతికపరమైన, న్యాయపరమైన సమస్యలు ఉండడంతో ప్రభుత్వము విలీనం ఆలోచనను విరమించుకుంది. వచ్చే విద్యా సంవత్సరం కూడా పాత విధానాన్ని కొనసాగించేలా నిర్ణయించింది. అందులో భాగంగానే ఈనెల 12 నుంచి జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్స్ ప్రక్రియను ప్రారంభించాల్సిందిగా ఇంటర్ బోర్డు అధికారులు షెడ్యూల్ విడుదల చేశారు. జూన్ 30 నాటికి మొదటి విడత అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ 1న తరగతులను ప్రారంభించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఎనిమిది, ప్రైవేటు కాలేజీలు 39, ఎయిడెడ్ కళాశాలలు 25 మొత్తం 72 ఉన్నాయి. ఒకవైపు ప్రైవేటు కళాశాలల మరోవైపు ప్రభుత్వ కళాశాలల లెక్చరర్లు ఇంటింటి ప్రచారాన్ని కరపత్రాలతో ముమ్మరం చేశారు. గత సంవత్సరం సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 3,982 మంది విద్యార్థులు చేరారు. వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్యను మరింత పెంచేందుకు ఇప్పటి నుంచే చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో వసతి గృహాలు ఉన్న కాలేజీల్లో ఎక్కువ మంది విద్యార్థులు చేరుతున్నారు. కోదాడ, సూర్యాపేట, హుజూర్నగర్ జూనియర్ కాలేజీల్లో వసతి గృహాల సౌకర్యం ఉందని ఆయా కాలేజీల లెక్చరర్లు ప్రచారం చేస్తున్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వమే మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. లెక్చరర్ల ప్రచార సరళిని పరిశీలించడంతోపాటు ప్రభుత్వము ప్రవేశపెట్టే మధ్యాహ్నం భోజనం కూడా విద్యార్థుల సంఖ్య పెంపుకు దోహదపడుతుంది.

## అభివృద్ధికి పునాది విద్య

### మొదటి పేజీ తరువాయి..

ప్రభుత్వ పాఠశాలల్లో ఒక ఉపాధ్యాయుడికి 30 మంది విద్యార్థులు ఉండాల్సి ఉన్నా ప్రస్తుతం 15 మంది మాత్రమే ఉన్నారని తెలిపారు. గతంలో టీచర్లు గ్రామాల్లోనే ఉండి విద్యార్థులతో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే వారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం విద్య కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, విద్యా కిట్‌లు, యూనిఫామ్‌లు, స్కాలర్‌షిప్‌లు అందజేస్తోందని తెలిపారు. ప్రభుత్వం 20 వేల కోట్ల రూపాయల వ్యయంతో 100 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నదని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ మాట్లాడుతూప్రభుత్వ పాఠశాల ల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం గావిద్యా వారోత్సవం నిర్వహించడం జరుగుతు న్నదని, ఇందులో భాగంగా నియోజకవర్గ స్థాయిలో సర్పంచులు, కార్పొరేటర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యను అందరికీ చేరువ చేసిన మహనీయులు సావిత్రి బాయి పూలే, జ్యోతిరావు పూలేలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తోందని తెలిపారు. జిల్లాలో ఇటీవల నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో 98.47 శాతం ఉత్తీర్ణత సాధించామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఐఐటీ కోచింగ్ కూడా అందిస్తున్నదని వెల్లడించారు. జిల్లాలో 43 పీఎం శ్రీ పాఠశాలల్లో ల్యాబ్‌లు, ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫామ్‌లు, పుస్తకాలు వంటి సౌకర్యాలు ఉచితంగా అందిస్తున్నందున బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరుగుతున్నాయని చెప్పారు.పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తూ వారి భవిష్యత్తుకు దోహదం చేస్తున్నదని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి ఈ విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా అందరూ కలిసి పనిచేయాలని కలెక్టర్ కోరారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య కోసం ఎన్నో నిధులను కేటాయిస్తున్నదని, విద్యతో సమాజంలో మార్పు వస్తుందని, పేద విద్యార్థులకు ఇంటిగ్రేట్స్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాస్ లు, ల్యాబ్స్ ఉన్నాయని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, స్థానిక కార్పొరేటర్ పున్న జ్ఞానేశ్వరి సర్పంచులు కార్పొరేటర్లు పాల్గొన్నారు

## ఖరీఫ్ పంటలకు పెరిగిన మద్దతు ధరలు

### మొదటి పేజీ తరువాయి..

ఈ నిర్ణయంతో యాదాద్రి భువనగిరి జిల్లాతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ సాగుకు రైతులు మరింత ఉత్సాహంగా ముందుకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా వరి, పత్తి, మొక్కజొన్న, కందుల సాగు ఎక్కువగా జరిగే జిల్లాల్లో ఈ పెంపు రైతులకు లాభదాయకంగా మారనుంది.సాధారణ వరి క్వింటాల్‌కు రూ.2441, ఏ గ్రేడ్ వరికి రూ.2461 మద్దతు ధర నిర్ణయించారు. గత ఏడాదితో పోలిస్తే వరిపై రూ.72 పెంపు లభించింది. జొన్న హైబ్రిడ్‌కు రూ.4023, మాల్దండి జొన్నకు రూ.4073, సజ్జలకు రూ.2900, రాగులకు రూ.5205, మొక్కజొన్నకు రూ.2410గా ధరలు ఖరారు చేశారు.పప్పుధాన్యాల్లో కందులకు రూ.8450, పెసలకు రూ.8780, మినుములకు రూ.8200 మద్దతు ధర ప్రకటించారు. కందులపై రూ. 450, మినుములపై రూ.400 వరకు పెంపు రైతులకు ప్రయోజనం చేకూర్చనుంది. నూనె గింజల విభాగంలో వేరుశెనగకు రూ.7517, సన్‌ఫ్లవర్ విత్తనాలకు రూ.8343, సోయాబీన్‌కు రూ.5708, నువ్వులకు రూ.10346, నైజర్ గింజలకు రూ.10052గా ధరలు నిర్ణయించారు. ముఖ్యంగా సన్‌ఫ్లవర్, నువ్వులు, నైజర్ గింజ లపై భారీ పెంపు ప్రకటించడం గమనార్హం. వాణిజ్య పంటల్లో మధ్యస్థ పత్తికి రూ.8267, పొడవైన నారు పత్తికి రూ.8667 మద్దతు ధర ఖరారు చేశారు. గత ఏడాదితో పోలిస్తే పత్తిపై రూ.557 పెంపు ఇవ్వడం వల్ల పత్తి సాగుదారులకు ఊరట లభించనుంది.కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రైతుల ఆదాయం పెరగడంతో పాటు ఖరీఫ్ సాగు విస్తీర్ణం కూడా పెరిగే అవకాశముందని వ్యవసాయ కార్మిక సంఘాల ప్రతినిధులు అభిప్రాయ పడుతున్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం ద్వారా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర వర్గాలు వెల్లడించాయి.

## ఒక్కో మిల్లు రోజుకు పది లారీలు దిగుమతి చేయాలి

### మొదటి పేజీ తరువాయి..

ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ట్రక్ సీట్లు, ఆన్ లోడ్ ప్రక్రియను పరిశీలించారు. వచ్చిన ట్రక్ సీట్లు అన్నింటిని వెంట వెంటనే పంపించడమే కాకుండా, టాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం గుమస్తాల కాలనీలో త్వరలో ప్రారంభించనున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ గృహ నిర్మాణ, ట్రాన్స్కో, మున్సిపల్, పంచాయతీరాజ్ ,ఆర్ అండ్ బి, రెవెన్యూ శాఖల అధికారులతో పనుల పురోగతి సమీక్షించారు. పెండింగ్ పనులన్నీ త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, కమిషనర్ శ్రీనివాస్, తహసిల్దార్ శ్రీనివాస్, సివిల్ సప్లై ఆర్ఐ రవీందర్ రెడ్డి, ఆర్ఐ కృష్ణయ్య, పిఆర్ ఏ ఈ ఈ జి. వరలక్ష్మి ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

## ఉద్యోగం వదిలి.. ఉద్యమ బాటలోకి

**గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమాల్లో చురుకైన పాత్ర**

**రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కూడా ప్రజా సమస్యలపై పోరాటం**

**తెలంగాణ ఉద్యమ వేదికలో కీలక బాధ్యతలు**

**తెలంగాణ సాధకులకు సముచిత స్థానం కల్పించాలి**

**ఉద్యమకారుల హామీల అమలుకు హైకోర్టు ఆశ్రయం**

**ఉద్యమకారులకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన హైకోర్టు**

**కెకె కమిటీ నియామకాన్ని స్వాగతించిన ఉద్యమ వర్గాలు**

**విద్యార్థి, నిరుద్యోగ యువత సమస్యలపై ఉద్యమం కొనసాగింపు**

**నాటి తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు, తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు**

సూర్యాపేట బ్యూరో, ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకొని తెలంగాణ ఉద్యమం కోసం ప్రజా పోరాటాల్లో కొనసాగిన ఉద్యమ నాయకుడు,తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం చందుపట్ల(బి) గ్రామానికి చెందిన ఆయన, తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమం ఉధృతంగా కొనసాగుతున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్2011 నోటిఫికేషన్‌లో ఓపెన్ కేటగిరీలో స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్ పి ఎఫ్)లో ఉద్యోగం వచ్చినప్పటికీ, రాష్ట్ర సాధన కోసం ప్రజలు, విద్యార్థులు ప్రాణత్యాగాలు చేస్తున్న వేళ ప్రభుత్వ ఉద్యోగంలో చేరడం సరైంది కాదని భావించి ఉద్యమబాట పట్టారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం గల్లీ నుంచి ఢిల్లీ వరకు జరిగిన పాదయాత్రలు, సదస్సులు, మహాధర్నాలు తదితర కార్యక్రమాల్లో పాల్గొని తన పాత్ర ప్రముఖంగా పోషించారు.రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కూడా పోరాటం :తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనంతుల మధు తన ఉద్యమ కార్యకలాపాలను కొనసాగించారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని స్వరాష్ట్రంలో సామాజిక న్యాయం సాధన దిశగా పనిచేస్తున్నారు. 2016లో డాక్టర్ చెరుకు సుధాకర్, యన్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన తెలం గాణ ఉద్యమ వేదిక రాష్ట్ర కమిటీలో కీలక బాధ్యతలు నిర్వహించారు.అదే ఏడాది ఆగస్టు 11న సూర్యాపేటలో తెలంగాణ ఉద్యమ సామాజిక శక్తుల సభ నిర్వహించగా, ఆగస్టు 12న తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కార్యక్రమాలు చేపట్టారు. తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం లేని వారు, రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా వ్యవహరించినవారు పదవులు అనుభవిస్తుండగా, తొలి, మలి దశ ఉద్యమ కారులు మాత్రం కనీస గుర్తింపుకూ నోచుకోలేకపోతున్నారనే అభిప్రాయం ఉద్యమ వర్గాల్లో వ్యక్తమవుతోంది.తెలంగాణ సాధన కోసం పోరాడిన వారికి స్వరాష్ట్రంలో గౌరవప్రద స్థానం కల్పించాలని, ఉద్యమకారుల సేవలను ప్రభుత్వం అధికారికంగా గుర్తించాలని అనంతుల మధు డిమాండ్ చేస్తున్నారు. ఉద్యమకారుల ఫోరమ్ ద్వారా కార్యాచరణ :2020లో కరోనా కాలంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు లక్ష్యంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆవిర్భవించగా, రాష్ట్ర నాయకుడిగా, ఉమ్మడి నల్గొండ జిల్లా చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. అదే సంవత్సరం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ఉద్యమ కారులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం సభలు, సమా వేశాలు, వివిధ నిరసన కార్యక్రమాలు నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మేని ఫెస్టోలో ఉద్యమకారుల అంశం చేరడంలో అనేక మంది ఉద్యమకారులతో పాటు తాను కూడా పోరాటంలో పాల్గొన్నారు.హైకోర్టును ఆశ్రయించిన ఉద్యమకారులు :అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంతో ఉద్యమకారుల్లో అసంతృప్తి వ్యక్తమైంది. ఉద్యమకారులు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నిస్తే ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో గొల్లపల్లి నాగరాజు, అంబు రాథోడ్, అనంతుల మధు, ఆచంపేట శ్రీనివాస్ తదితరులు కలిసి ఈ ఏడాది ఫిబ్రవరి 9న తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి ధర్మాసనం ఫిబ్రవరి 23న ఉద్యమకారులకు అనుకూలంగా తీర్పు వెలువరించింది. ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై చర్యలు చేపట్టాలని సూచిస్తూ ఎనిమిది వారాల గడువు విధించింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల గుర్తింపునకు కెకె కమిటీని నియమించింది.కెకె కమిటీ నియామకాన్ని ఉద్యమ వర్గాలు స్వాగతిస్తున్నప్పటికీ, కేసులు లేదా ఇతర సాకులు చూపకుండా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడిని గుర్తించి గౌరవించాలని వారు కోరుతున్నారు.

**ఉద్యమకారులకు ఇంటి స్థలం కల్పించాలి :**

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అనేక మంది ఇప్పటికీ కనీస గుర్తింపుకూ నోచుకోలేదనే అభిప్రాయం ఉద్యమ వర్గాల్లో వ్యక్తమవుతోంది.గతంలో పేదరిక ప్రామాణికంతో వివిధ ప్రభుత్వాలు ఇంటి స్థలాలు పంపిణీ చేసిన ఉదాహరణలను ప్రస్తావిస్తూ, సంవత్సరాల పాటు ఉద్యమాల్లో పాల్గొన్న ఉద్యమకారులకు కనీసం ఇంటి స్థలం కల్పించడంలో ప్రభుత్వం వెనుకడుగు వేయకూడదనే డిమాండ్ వినిపిస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమం కొనసాగించాలనే నిర్ణయంతో ఉద్యమకారులు ఉన్నట్లు తెలుస్తోంది.ఇదిలా ఉండగా, తెలంగాణ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉచిత, నాణ్యమైన విద్యావైద్య సేవల కోసం కూడా వివిధ స్థాయిల్లో పోరాటాలు కొనసాగుతున్నాయి. విద్యార్థులు, నిరుద్యోగ యువత, ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఉద్యమ వర్గాలు పేర్కొంటున్నాయి.

# సంస్కరణలతో సవాళ్లకు పరిష్కారాలు, అవకాశాలు

**తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకృష్ణారెడ్డి.**

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 13** తెలంగాణ ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఎంజీయూలో సిలబస్ సంస్కరణలు పై డిగ్రీ అధ్యాపకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ప్రస్తుతం మార్పుల దశలో, విద్యారంగం సైతం పరివర్తనకు మినహాయింపు కాదని ఈ మారుతున్న కాలంలో భారతదేశానికి ఉన్న నిజమైన సంపద, యువత అని, రాబోయే రెండు, మూడు దశాబ్దాలు అపారమైన మానవ వనరులతో భారతదేశానికి స్వర్ణయుగాన్ని అందించే గొప్ప అవకాశమని, సంస్కరణలతోనే సవాళ్లకు పరిష్కారాలు సాధ్యమని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ పేర్కొన్నారు. విద్యా నాణ్యతను మరింత మెరుగుపరచాలంటే అన్ని భాగస్వామ్య వర్గాలను కలుపుకొని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఉన్నత విద్యలో సాంకేతికత వినియోగం అత్యంత కీలకమని పేర్కొన్న ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి, డిగ్రీ స్థాయిలో బోధనలో కనీసం 15 నుంచి 20 వరకు టెక్నాలజీని సమన్వయం చేయాలని సూచించారు. విద్యను ఆధునీకరించడంతో పాటు, విద్యార్థులను భవిష్యత్ అవసరాలకు సిద్ధం చేయాలంటే కొత్త పద్ధతులు, డిజిటల్ సాధనాలు, ఆన్‌లైన్ వనరుల వినియోగం పెరగాల్సి ఉందన్నారు. భారతదేశం శాస్త్ర, సాంకేతిక రంగాలలో ప్రగతి సాధించినప్పుడే ప్రపంచ శక్తిగా ఎదుగుతుందని ఆయన అన్నారు. విమానయానం, రక్షణ, వ్యవసాయం, మార్కెటింగ్, విపత్తు నిర్వహణ, సముద్ర పరిశోధన, సముద్ర గర్భ పరిశోధనలు వంటి అనేక కొత్త రంగాల్లో అవకాశాలు వేగంగా విస్తరిస్తున్నాయని వివరించారు. విద్యార్థులు ఈ కొత్త అవకాశాలను గుర్తించి, వాటికి అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. భవిష్యత్



అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందిస్తున్న కొత్త సిలబస్‌లో సాంకేతికత, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, చట్టంవిధానంప్రభుత్వం, పరిశోధన అనే నాలుగు ముఖ్య భాగాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సిలబస్ విద్యార్థులను కేవలం పాఠ్యాంశాలకే పరిమితం చేయకుండా, ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టులు, ఫీల్డ్ స్టడీలు, కేస్ స్టడీల ద్వారా ప్రాక్టికల్ అనుభవాన్ని అందించేలా రూపుదిద్దుకుంటుందన్నారు. అలాగే, కృత్రిమ మేధస్సు మరియు విద్యారంగంలో వస్తున్న కొత్త మార్పులను నిరంతరం అధ్యయనం చేసి, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను అన్వేషించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యారంగం భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొని అవకాశాలను సృష్టించే దిశగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రపంచ పోటీని ఎదుర్కొని భారత విద్యార్థులను గ్లోబల్ లీడర్స్‌గా తీర్చిదిద్దడంలో అధ్యాపకుల పాత్ర అత్యంత కీలకమని ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి అభిప్రాయపడ్డారు. విద్యారంగంలో నాణ్యత, నైపుణ్యం, పరిశోధన, సాంకేతికతల సమన్వయం ద్వారా మాత్రమే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ప్రమాదవశాత్తు నిమ్మ తోట దగ్ధం

**సుమారు 4 లక్షల నష్టం, ఆదుకోవాలని ప్రభుత్వానికి వేడుకోలు**



**శాలిగౌరారం, ప్రభాతవార్త, మే 13** శాలిగౌరారం మండల పరిధిలో ని అంబారిపేట గ్రామానికి చెందిన మొలుగూరి మరియమ్మ కు చెందిన నిమ్మ తోట ప్రమాదవశాత్తు 60 నిమ్మ చెట్లు దగ్ధం అయ్యాయి. సుమారు 4 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగింది. మాది నిరు పేద కుటుంబం నిమ్మ తోట మీదనే ఆధారపడి జీవిస్తున్నామని మమ్మల్ని ఆదు కోవాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు తోట వినోద్ కుమార్, సిపిఎం మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు చలకాని మల్లేష్ తదితరులు దగ్ధమైన నిమ్మ తోటను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మొలుగూరి మరియమ్మది పేద కుటుంబమని, ప్రభుత్వం, అధికారులు స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

# గ్రామాల్లో జనగణన సందడి... ఇంటింటికీ ఎన్యూమరేటర్లు..

**డిండి, మే 13, ప్రభాతవార్త,**



డిండి వ్యాప్తంగా జనగణన (సెన్సస్) ప్రక్రియ అత్యంత కీలకంగా కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొదటి అధికారిక జనాభా లెక్కలు కావడంతో ప్రభుత్వం దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం స్వీయ గణన దశ ముగియడంతో, మే 11 నుండి ఎన్యూమరేటర్లు నేరుగా గ్రామాల్లోని ప్రతి ఇంటికీ తిరుగుతున్నారు. ఈసారి జనగణనలో మునుపటి కంటే భిన్నంగా డిజిటల్ పద్ధతిని అవలంబిస్తున్నారు. పేపర్ ఫారమ్‌ల కంటే ఎక్కువగా మొబైల్ యాప్‌ల ద్వారా వివరాల నమోదు జరుగుతోంది. పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు ఎన్యూమ రేటర్లుగా వ్యవహరిస్తున్నారు. సుమారు 33 రకాల ప్రశ్నలతో కూడిన ఫారమ్ ద్వారా గృహ వసతులు, ఆస్తులు, విద్య, ఉపాధి వంటి వివరాలను సేకరిస్తున్నారు. కేవలం జనాభా సంఖ్యనే కాకుండా, తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన సామాజికఆర్థిక, విద్య, ఉపాధి మరియు కుల సర్వే వివరాలు కూడా ఈ ప్రక్రియలో కీలకంగా మారాయి. ఇటీవల విడుదలైన నివేదిక ప్రకారం.. రాష్ట్రంలోని 135 కులాలు సగటు వెనుకబాటుతనం కంటే ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. ఈ వివరాల ఆధారంగానే భవిష్యత్తులో సంక్షేమ పథకాల రూపకల్పన, రిజర్వేషన్ల అమలు ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసిన విషయం విధితమే. ప్రజల అపోహలు ప్రభుత్వ భరోసా... జనాభా లెక్కల కోసం వివరాలు ఇస్తే రేషన్ కార్డులు లేదా ఇతర సంక్షేమ పథకాలు కట్ అవుతాయనే అపోహ గ్రామాల్లో నెలకొంది. దీనిపై అధికారులు స్పందిస్తూ.. ఖిఇది కేవలం అభివృద్ధి ప్రణాళికల కోసం చేసే సర్వే మాత్రమేనని, ఎవరికీ పథకాలు ఆగిపోవనిఖి భరోసా ఇస్తున్నారు. ప్రతి ఇంటికీ నంబర్ కేటాయించి, గోడలపై గుర్తులు వేసే ప్రక్రియ కొనసాగుతోంది. గ్రామాల్లోని ప్రతి పౌరుడు తమ కుటుంబ వివరాలను పారదర్శ కంగా అందించి, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

## స్కూటీని ఢీ కొట్టిన ట్రాక్టర్ వ్యక్తి మృతి

**నల్గొండ రూరల్ మే 13, ప్రభాత వార్త:**



నల్గొండ మండలంలోని వెలుగు పల్లి గ్రామానికి చెందిన బెలిదే శ్రీనివాస్ తండ్రి రామయ్య, (49) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. రూరల్ ఎస్సై దొంగరి సైదా బాబు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం 11 గంటలకు 10 నిమిషాల సమయంలో టిఎస్5 ఈజి 4634 నెంబర్ గల తన స్కూటీ పైన నల్గొండ నుండి వెలుగు పల్లికి బెలిదే శ్రీనివాస్ వెళ్తుతుండగా, వెలుగు పల్లి గ్రామం చౌరస్తాలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ నంబర్ టిఎస్05 యుఈ6825 గల దాని డ్రైవర్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తన ట్రాక్టర్ ను అతి వేగంగా, అజాగ్రత్తగా నడిపి బెల్దె శ్రీనివాస్ యొక్క స్కూటికి ఢీకొట్టడంతో, బెలిదే శ్రీనివాస్ కు తలకు తీవ్ర గాయాలైయి అక్కడికి అక్కడే చనిపోయారు. మృతుడి భార్య బెల్దె పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనదని రూరల్ ఎస్సై దొంగరి సైదాబాబు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఘనంగా రవిశంకర్ గురూజీ జన్మదిన వేడుకలు

**చిట్యాల రూరల్, మే 13, ప్రభాతవార్త :** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో మానవతావాది, ఆధ్యాత్మికవేత్త, శాంతి దూత రవిశంకర్ గురూజీ 70వ జన్మదిన వేడుకలను ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్, నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవిశంకర్ గురూజీ చిత్ర పటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక శ్రీరామ లింగేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో విద్యార్థులు, యువకులు, గ్రామ పెద్దలతో యోగా, మెడిటేషన్, సుదర్శన క్రియ చేయించి మాట్లాడారు. యువత ఒత్తిడి, ఆందోళనలకు దూరంగా ఉండి యోగా, సుదర్శన క్రియల ద్వారా మానసిక ప్రశాంతతను పొందాలని సూచించారు. సమాజ సేవా కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొని దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. అనంతరం చిన్నారులు, విద్యార్థులకు మిఠాయిలు, పండ్లు, స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, వార్డ్ సభ్యులు పాకాల దినేష్, మేడబోయిన స్వాతి శ్రీను, బోయ స్వామి, గుత్తా రవీందర్ రెడ్డి, గంగాపురం వెంకన్న, ఉయ్యాల మల్లేష్, మాదగాని నరేష్, పల్లపు రామకృష్ణ, జనగాం స్వామి, హాకీ క్రీడా కోచ్ గంగాపురం రాములు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**మండల తహశీల్దార్ ఏ.పుష్పలత**

**కట్టంగూరు, మే 13, ప్రభాతవార్త,** మండలంలో ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియను రెవెన్యూ అధికారులు ముమ్మరం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని ఉన్నతాధి కారులు ఆదేశించడంతో, కట్టంగూరు మండల తహశీల్దార్ ఏ. పుష్పలత బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. మండల పరిధిలోని పిట్టంపల్లి గ్రామంలో గల మణిసాయి రైస్ మిల్లును, నకిరేకల్ మండలంలోని నెల్లిబండలోని రైస్ మిల్లులను సందర్శించారు. పిట్టంపల్లి ఐకేపీ కేంద్రం నుండి ధాన్యంతో వచ్చిన లారీలను మిల్లు వద్ద అన్‌లోడింగ్ చేస్తున్న తీరును ఆమె స్వయంగా పర్యవేక్షించారు. లారీల రాక, అన్‌లోడింగ్ సమయం, మిల్లులో నిల్వ సామర్థ్యం గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పుష్పలత మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోకుండా తక్షణమే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేసుకోవాలని, ఎక్కడా లారీలు వేచి ఉండకుండా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా ఐకేపీ కేంద్రాల నుండి వచ్చే ధాన్యం విషయంలో నిర్లక్ష్యం వహించరా దని మిల్లు నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, మిల్లు ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## మైనర్ బాలుడి అదృశ్యం.

**మిర్యాలగూడ, మే 13. ప్రభాతవార్త:.**

ఆడుకుంటానని ఇంటి నుంచి బయటికి వెళ్లి న మైనర్ బాలుడు అదృశ్య మైన ఘటన బుధవారం పట్టణంలో వెలుగు చూసింది.



మిర్యాలగూడ వన్ టౌన్ సీఐ నాగభూషణ రావు తెలిపిన వివరాల ప్రకారం... ముత్తిరెడ్డి కుంటకి చెందిన దేవరపల్లి లలిత కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సెయింట్ మేరీ స్కూల్లో 6వ తరగతి చదువుతున్న ఆమె కుమారుడు దేవరపల్లి శ్యామ్ (13) ఈనెల 12 వ తేదీ సాయంత్రం ఆడుకుంటానని బయటికి వెళ్లి తిరిగి రాలేదని, స్నేహితులు బంధువులను విచారించినా బాలుడి ఆచూకీ దొరకలేదన్నారు. బాలుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎం.నాగ భూషణరావు పేర్కొన్నారు. సమాచారం తెలిసినవారు 8712670149 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ప్రభుత్వ విద్య ద్వారానే విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి..



**కోదాడ, మే 13, ప్రభాతవార్త :**

ప్రభుత్వ విద్య ద్వారానే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి, వికాసం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి కే అశోక్ పేర్కొన్నారు. ప్రభుత్వ బడులలో పిల్లల నమోదు పెంచడానికి, విద్యాభివృద్ధికి స్థానిక ప్రజా ప్రతినిధులు బడిబాట కార్యక్రమంలో పాల్గొని కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా మే 11 నుండి 17 వరకు జరుగుతున్న విద్యా వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక సిసి రెడ్డి విద్యా నిలయంలో ఏర్పాటు చేసిన కోదాడ నియోజకవర్గ సర్పంచులు, ప్రజాప్రతినిధులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ బడుల నిర్వహణలో ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం, పర్యవేక్షణ ఉండాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాల ద్వారా నాణ్యమైన విద్య, అందరికీ సమాన విద్యాలభిస్తుందన్నారు. 2026 పదవ తరగతి పరీక్షల ఫలితాలలో సూర్యాపేట జిల్లా రాష్ట్ర స్థాయిలో ఏడవ స్థానంలో నిలవడం మనందరికీ గర్వకారణమన్నారు. అందరి సమిష్టి కృషితో రానున్న విద్యా సంవత్సరంలో మొదటి మూడు స్థానాలలో ఉండేందుకు ప్రణాళికబద్ధంగా కృషి జరుగుతుందని తెలిపారు. 2026 27 విద్యా సంవత్సరంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల పాఠశాలలలో ఉపాధ్యాయుల కొరత లేకుండా సర్దుబాటు చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాభివృద్ధికి తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, మోడల్ స్కూల్స్, మధ్యాహ్న భోజనంతోపాటు రానున్న విద్యా సంవత్సరంలో పాఠశాలల లో ఉదయం పూట అల్పాహారం అందించనున్నట్లు తెలిపారు. ఎడ్యుకేషన్ కిట్, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, స్కూలు డ్రెస్సు సకాలంలో అందించడం ద్వారా తోడ్పాటునందిస్తుందని తెలిపారు. జిల్లా ఎం పి ఓ రాంబాబు , డి ఎల్ పి ఓ పార్థసారధి మాట్లాడుతూ స్థానిక ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు ప్రభుత్వ బడి విద్యా పథకాలను ప్రతినెల సందర్శించి పరిశీలించాలని, పిల్లల నమోదు, హాజరు శాతం పెరుగుదలకు, బడి ఈడు పిల్లలు బడిలో ఉండేటట్లు, డ్రాప్స్ రేటు నమోదు కాకుండా, స్థానిక విద్యావేత్తలు పాఠశాల పూర్వ విద్యార్థుల దాతల సహాయ సహకారాలను తీసుకుని పాఠశాల మౌలిక వసతుల కల్పనలో, సాంకేతిక విద్య ప్రభుత్వ బడుల సర్వాంగ సుందరంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దటంలో మనందరి బాధ్యతగా భాగస్వామ్యం తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ విద్య ప్రాధాన్యతను, ప్రైవేటు విద్యా ప్రభుత్వ విద్య మధ్య వ్యత్యాసాలను గ్రామస్థాయి సమావేశం ఏర్పాటు చేసుకొని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలో ప్రతినెల జరిగే ఎస్ఎంసి, పిటిఏ సమావేశాలలో గ్రామ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొని ఉపాధ్యాయులతో సత్సంబంధాలు, సూచనలు, సలహాలతో ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన జానపదాలు అహుతులను ఆకట్టుకున్నాయి. కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అనంతగిరి ,చిలుకూరు, మునగాల ,నడిగూడెం, మోతే, మండలాల ఎంఈఓ లు శ్రీనివాసరావు, నరసింహారెడ్డి, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, గోపాల్ రావు, డి ఆర్ పి వి. రమేషు మాట్లాడారు. కోదాడ నియోజకవర్గస్థాయి వివిధ మండలాల ఏం ఆర్ సి సిబ్బంది, ఉపాధ్యాయులు ఎస్. కె ఖాజామీయా, బడుగుల సైదులు , పద్మ, విజయ కోదాడ నియోజవర్గంలోని గ్రామాల సర్పంచులు, కోదాడ మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## భూసారం పెంచుకోవాలి



**మునగాల ,మే 13, ప్రభాతవార్త**

:భూసారం పెంచుకోవాలని శాస్త్రవేత్త డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. బరకత్ గూడెం గ్రామం లో రైతులుకు అవగాహన సమావేశం నిర్వహించారు. శాస్త్రవేత్త డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ యూరియా వాడకం వలన కలిగే అనర్ధాలు, పంటమార్పిడి పై అవగాహన కలిగి ఉండాలన్నారు. భూసార పరీక్షలు చేయించు కోవాలన్నారు. సేంద్రియ వ్యవసాయం, మార్కెట్లో డిమాండ్ రైతుల కు వివరించారు. వరి రకాల సాగు గురించి శాస్త్ర వేత్త చంద్రశేఖర్ వాన కాలం సాగుకు అనుకూలమైన వరి విత్తనాలు , నేల సారం పెంచే పద్ధతులను వివరించారు. కార్యక్రమం లో వ్యవసాయ అధికారి బి రాజు, గ్రామ సర్పంచ్ సల్ల గురవయ్య, వ్యవసాయ విస్తీర్ణ అధికారి మహితా రెడ్డి , ఉద్యాన శాఖ విస్తరణ అధికారి అబిల్, కృషి విజ్ఞాన కేంద్రం ,కంప సాగర్ సాయికృష్ణ, సాయికుమార్, అభ్యుదయ రైతులు వీరరెడ్డి, వెంకట్ రెడ్డి, నారాయణరెడ్డి, రామిరెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్పోస్ట్ తనిఖీ చేసిన ఎస్పీ.

**..... కోదాడ,మే 13, ప్రభాతవార్త :**

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్య వారధిగా ఉన్న జాతీయ రహదారి 65 పై కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రామాపురం వద్ద ఏర్పాటుచేసిన అంతరాష్ట్ర సరిహద్దు చెక్పోస్ట్ ను బుధవారం జిల్లా ఎస్పీ నరసింహ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం, ప్రభుత్వ పంపిణీ బియ్యం, పశువుల రవాణా, మద్యం, ఇసుక, ఇతర నిషేధిత వస్తువుల అక్రమ రవాణా నిర్మూలించడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ ద్వారమైన సూర్యాపేట జిల్లా రామాపురం వద్ద అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ చెక్ పోస్ట్ నందు పోలీసు సిబ్బంది, రెవెన్యూ, ఇతర శాఖల సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారని, అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించడంలో పటిష్టంగా పనిచేస్తున్నామని ఎస్పీ తెలిపారు. చెక్పోస్ట్ వద్ద ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలని, సిబ్బందికి కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. చెక్పోస్ట్ నందు విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సామాన్య ప్రజానీకానికి సామాన్య ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తనిఖీలు క్షుణ్ణంగా నిర్వహించాలని సూచించారు. రెండు రాష్ట్రాల మధ్య ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా ఈ సరిహద్దు చెక్పోస్ట్ నందు పటిష్టమైన నిఘా ఉంచామన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో పండిన వరి ధాన్యాన్ని తెలంగాణకు వచ్చి అమ్మకుండా నిఘా ఉంచామని, ఎవరైనా ఇలాంటి వాటికి పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిఎస్పీ శ్రీనివాసరెడ్డి, రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి లు ఉన్నారు.

## మిల్లర్లు ధాన్యం దిగుమతుల్లో జాప్యం చేయవద్దు

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



**మునగాల ,మే 13, ప్రభాతవార్త :**

మిల్లర్లు ధాన్యం దిగుమతుల్లో జాప్యం చేయవద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ రైస్ మిల్, ధాన్యం కొనుగోలు సెంటర్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లుకు రవాణా చేయాలన్నారు. మిల్లర్లు వచ్చినటువంటి ధాన్యాన్ని జాప్యం లేకుండా దిగుమతి చేసి ట్రాన్స్పోర్ట్ వాహనదారులకు రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ విషయమై అధికారుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఆయన వెంట ఎస్పీ నరసింహ , డి ఎస్ ఓ మోహన్ బాబు, తాసిల్దార్ సరిత పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు

**మునగాల , మే 13, ప్రభాతవార్త :**

విధుల పట్ల నిర్లక్ష్యం వస్తే చర్యలు తప్పవని డాక్టర్ కోటి రత్నం అన్నారు.మునగాల ప్రాథమిక వైద్యశాలలో డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్న రవీందర్ పై జిల్లా వైద్య శాఖ ఉన్నత అధికారుల కమిటీ బుధవారం విచారణ కమిటీ చేపట్టారు. స్థానిక వైద్యశాల లో ఎం ఎల్ హెచ్ పి గా పనిచేస్తున్న దివ్య డాక్టర్ రవీందర్ తన విధులకు ఆటంకం కల్పిస్తు న్నారని, తనను మానసిక వేధింపులకు, పని ఒత్తిడికి చేస్తున్నారని అన్నారు. వ్యక్తిగతంగా దుర్భాషలాడుతున్నారని ఆరోపిస్తూ ఇటీవల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ కు ఫిర్యాదు చేయగా స్పందించిన జిల్లా స్థాయిలో విచారణ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డాక్టర్ రవీందర్ పై పూర్తిస్థాయి విచారణ నిర్వహించి నివేదిక అందజేయాలని ఆదేశించడంతో,జిల్లాస్థాయి ఉన్నతాధికారులు విచారణ ప్రారంభించారు. వైద్యశాల లో ఎం ఎల్ హెచ్ పి గా పని చేస్తున్న దివ్య నుంచి రాతపూర్వకంగా వాగ్మూలం స్వీకరించినట్లు తెలిపారు. ఈ విచారణలో పిఓసి హెచ్ ఐ పరిపాలన అధికారి డాక్టర్ కోటిరత్నం, డిప్యూటీ డిఎం హెచ్ ఓ కోదాడ డాక్టర్ ఎం మాధవ్ కుమార్ పాల్గొన్నారు.




## విశ్రాంత ఉద్యోగుల సంతాపం



**నడిగూడెం, మే 13, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ సీనియర్ సభ్యురాలు ఫ్యామిలీ పెన్షనర్ పాతకొట్ల మంగమ్మ మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ సంతాపం ప్రకటించింది. మంగమ్మ పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె మరణం సంఘానికి తీరని లోటు అని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా శాఖ జాయింట్ సెక్రెటరీ గుండు అనంత రాములు, నడిగూడెం మండల శాఖ అధ్యక్షుడు ఎండి ఖలీల్ అహ్మద్, మండల శాఖ ఆర్థిక కార్యదర్శి ఎండి ఇబ్రహీం, ఆర్గనైజింగ్ కార్యదర్శి డి అంజయ్య, సంయుక్త కార్యదర్శి వేపూరి రాములు, సీనియర్ నాయకులు ఎండి జానిమియా, డి వీరయ్య, పి విజయమ్మ, డి వెంకటేశ్వర్లు పాల్గొని సంతాపం తెలిపారు.

## సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం

**నడిగూడెం, మే 13, ప్రభాతవార్త:**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ అడ్వాన్సుడ్ సప్లమెంటరీ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఉదయం జరిగిన ప్రథమ సంవత్సరం తెలుగు పరీక్షకు 109 మంది విద్యార్థులకు గాను 102 మంది హాజరైనట్లు సిఎస్. విజయ్ నాయక్ తెలిపారు. మధ్యాహ్నం జరిగిన ద్వితీయ సంవత్సరం తెలుగు పరీక్షకు 17 మంది విద్యార్థులకు గాను 15 మంది హాజరైనట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. పరీక్షా కేంద్రం వద్ద 163 సెక్షన్ అమలు చేశారు. సీసీ కెమెరాల నిఘా నీడలో పరీక్షలు నిర్వహించారు.

## సకాలంలో విత్తనాలు సరఫరా చేయాలి

**నడిగూడెం, మే 13, ప్రభాతవార్త:**

వానాకాలం సీజన్ ప్రారంభమయ్యే సమయం ఆసన్నమైనందున సకాలంలో రైతులకు విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలని రైతు సంఘం నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. ఈ నెలాఖరులో దుక్కులు దున్నటం ప్రారంభిస్తారని ఆ తర్వాత జిలుగు విత్తనాలను వ్యవసాయ భూముల్లో వెదజల్లుతారని అన్నారు. ఇప్పటికే యాసంగి ధాన్యం మార్కెట్లకు, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించారని ఇక వానాకాలం వరి సాగుపై రైతులు దృష్టి సారించారన్నారు. ముందుగా జీలుగు విత్తనాలను రైతులకు సరఫరా చేసి ఆ తర్వాత వరి విత్తనాలను ఎరువులను సకాలంలో అందజేయాలని కోరారు. అదునులో వ్యవసాయ పనులు ప్రారంభిస్తే ఆశించిన పంట దిగుబడి సాధించవచ్చు అన్నారు.



# గ్రామాల సమగ్రాభి వృద్దే ప్రభుత్వ ధ్యేయం : జయవీర్ రెడ్డి

త్రిపురారం,మే 13. ప్రభాతవార్త:.

ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయక త్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా గ్రామాలలో కనీస మౌలిక వసతుల కల్పన లో గ్రామాల సమాగ్రా భివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూ రు జయవీర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహిళా సమా ఖ్య భవనాలు,శుద్ధ జలాల వాటర్ ప్లాంట్, మాటూరు గ్రామపంచాయతీ నూతన కార్యాలయ భవనం, దుగ్గే పల్లి గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమాలలో పాల్గొని వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సాధికారతే లక్ష్యంగా వారిలో నాయకత్వ లక్షణాలు పెంపు, శిక్షణ, నైపుణ్యాల మెరుగు కొరకు మహిళా సమాఖ్య భవనాలు దోహదపడతాయన్నారు. మండల కేంద్రంలోని ప్రజలకు శుద్ధమైన జలాలు



అందించేందుకు తన సహకారంతో ఏర్పాటు చేసిన శుద్ధ జలాల వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. పేదలకు సొంతింటి కల సహకారం చేసే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, అందులో భాగంగానే మండలంలోని దుగ్గేపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మంజూరైన 15 ఇండ్లలో పోల గాని పావని శేఖర్, నర్సింగ్ వరలక్ష్మి, కోట్ల శీ నమ్మ ఇండ్లను ఆయన ప్రారంభించారు. మాటూరు గ్రామంలో 20 లక్షల రూపాయల ఉపాధి హామీ పథకంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎడవల్లి శేఖర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ అంకతి సత్యం, వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సర్పంచులు బైరం లక్ష్మి, ధనావత్ వెంకట్రాం నాయక్, మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, దానావత్ భాస్కర్ నాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, బైరం కృష్ణ, అమరేందర్ రెడ్డి, వల్లభరెడ్డి, సాగర్ రెడ్డి, నంద్యాల రంగారెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు గండమల్ల నాగమణి, ఏపీఎం కానూరి నాగేందర్, పంచాయతీ కార్యదర్శులు కోడిరె క్క రాజేందర్, రజియా సుల్తానా, రాధిక, సీసీలు, గ్రామసంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేయాలి:. త్రిదండి చిన్న జీయర్ స్వామి.

త్రిపురారం, మే 13. ప్రభాతవార్త:.

లోక కళ్యాణార్థము విశ్వమానవాళి సుఖ సౌఖ్యాల కొరకు సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించుకుందామని శ్రీమాన్ త్రిదండి చిన్న జీయర్ స్వామి అన్నారు. మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయప్రాంగణంలో ఏర్పాటుచేసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ట, 16 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ భావితరాలకు భారతదేశ సంస్క ృతి సంప్రదాయాలపై విస్తృత ప్రచార కల్పించడంతోపాటు ఆధ్యాత్మిక భావనతో సమస్త మానవాళి భక్తి భావంతో మెలగాలని ప్రవచించారు. సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుం దూరు జయవీ ర్ రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్



నాయక్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి లకు తమ మంగళ కరకమలములతో ఆశీర్వచనాలు అందజేశారు. అంతకుముందు సంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో వేద పండితులు ఫణి కుమార చార్యుల ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణ వేడుకను ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడు తూ పురాతనమైన ఈ దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారికి ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని అప్పలమ్మ గూడెం గ్రామంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో బ్రహ్మశ్రీ దేవాద్రి శ్రీ కోటేశ్వర శర్మ నేతృత్వంలో యంత్ర, విగ్రహ స్థాపన, జీవ ధ్వజ శిఖర ప్రతిష్ట జరిపి స్వామివారి శాంతి కళ్యాణాన్ని సంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో గ్రామంలో ఆధ్యాత్మిక శోభతో పాటు పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి పూజాధి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఉచిత తైక్వాండో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

గుర్రంపోడు, మే 13 ప్రభాతవార్త:



గుర్రంపోడు మండలం మోసంగి గ్రామంలో విద్యార్థులకు ఉచిత టైక్వాండో వేసవి ప్రత్యేక శిక్షణ శిబిరం (సమ్మర్ స్పెషల్ ఉచిత క్యాంపు) ఘనంగా ప్రారంభమైంది. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు, వారి శారీరక, మానసిక దృఢత్వానికి ఈ శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.గ్రామ సర్పంచ్ పిల్లి ఉమారాణి అభినయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఉచిత శిక్షణా శిబిరాన్ని టైక్వాండో జిల్లా జనరల్ సెక్రెటరీ అనిల్ కుమార్, సర్పంచ్ పిల్లి ఉమారాణి అభినయ్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ఇలాంటి క్రీడల్లో రాణించాలన్నారు. ముఖ్యంగా బాలికలకు ఆత్మరక్షణ విద్య ఎంతగానోఉపయోగపడుతుందని, గ్రామీణ ప్రాంత పిల్లల కోసం ఉచితంగా ఈ క్యాంపును ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కోట్ల శ్రీనాథ్, వార్డు సభ్యులు నిరసన మెట్ల లవ కుమార్, మాదాసు శ్రీకాంత్, నిరసన మెట్ల సందీప్, బడుగుల శ్రీనివాస్, నిరసనమట్ల బాలయ్య, కాంచని చంటి, గోవు నాగరాజు, నిరసన మెట్ల సంతోష్, నడ్డి మల్లేష్, మర్రి నాగరాజు, పిల్లి నాగరాజు పాల్గొన్నారు. వీరితో పాటు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించేందుకు విచ్చేసిన టైక్వాండో కోచ్ మనోజ్, సీనియర్ ప్లేయర్ పూర్ణ చందు, మరియు మర్రి మైసయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో ఉచితంగా క్రీడా శిక్షణ అందిస్తున్నందుకు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు సర్పంచ్ పిల్లి ఉమారాణి అభినయ్ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం

గుర్రంపోడు, మే 13, ప్రభాతవార్త:



మండల బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని బుధవా రం బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతి రావు ప్రారంభించారు. బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు రానున్న రోజులలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని మళ్లీ నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరవేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వజ్జ ధనుంజయ, రామగిరి చంద్రశేఖర రావు సామల బోజ్జయ్య,నాగరాజు నాయక్,షేక్ సిరాజ్, కామల్ల రాములు, సల్వాది నగేష్,నాగేశ్వరరావు, సింగం ప్రవీణ్, మారం గోపాల్ రెడ్డి ,కునూరు సైదిరెడ్డి,ఆవుల కృష్ణ,మండలి రాములు,బాణాల రామకృష్ణారెడ్డి,ప్రజా ప్రతినిధులు మండల ముఖ్య నాయకులు అన్ని గ్రామాల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు

## పశువుల కొట్టం దగ్ధం

గుర్రంపోడు, మే 13, ప్రభాతవార్త :

మండలంలోని చేపూరు గ్రామానికి చెందిన కుందనపల్లి నారాయణ కు చెందిన కొత్తలాపురం శివారులో గల పశువుల కొట్టాన్ని మంగళవారం గుర్తుతెలియని వ్యక్తులు తగలబెట్టిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడి కథనం ప్రకారం.. కొత్తలాపురం శివారు లో గల నారాయణ అనే రైతుకు చెందిన పశువుల కొట్టానికి గుర్తుతెలియని దుండగులు నిప్పు పెట్టారు. ఈ ప్రమాదంలో పశువుల కొట్టం పూర్తిగా కాలిపోయిందని, సుమారు లక్షా ఇరవై వేల రూపాయల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘోరానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని కోరుతూ బాధితుడు నారాయణ గుర్రంపోడు పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలిపారు

# నాగార్జున సాగర్ వార్త

## పది" ప్రతిభావంతులకు నేడు సన్మానం

. త్రిపురారం,మే 13. ప్రభాతవార్త:.



SAI VARSHA



RAPOLU MEGHANA



NAVYA

2025 2026 విద్యా సంవత్సరానికి గాను ఇటీవల ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థినులను ఈనెల 14న హైదరాబాదులోని బంజారా భవన్ లో బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ చే సన్మానం చేయనున్నట్లు ఎంఈఓ రామావత్ రవి నాయక్ తెలిపారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ మండల కేంద్రంలోని బీసీ బాలికల సంక్షేమ వసతి గృహంలో ఉండి ఆల్ఫా ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్. మేఘన 556/600,స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన కే.నవ్య, ఎం సాయి వర్ష 552 /600 మార్కుల చొప్పున అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో యాంకర్ గా నిలిచిన వీరిని ప్రభుత్వం తరఫున సన్మానించనున్నట్లు తెలిపారు. అత్యుత్తమ ప్రతిభతో రాష్ట్రస్థాయి పురస్కారాన్ని అందుకుంటున్న విద్యార్థులను ఆల్ఫా పాఠశాల ప్రిన్సిపల్ ఎం.ఎ సలీం, స్థానికజిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు నూనె సత్యనారాయణ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేయండి



త్రిపురారం, మే 13. ప్రభాతవార్త:.

కోదాడ జడ్చర్ల ప్రధాన జాతీయ రహదారి పై గల దినదినాభివృద్ధినున్న త్రిపురారం మండల కేంద్రానికి ప్రస్తుతమున్న తాగునీటి వనరులు సరిపోకపోవడంతో తాగునీటి సమస్య ఎదుర్కొంటున్నందున గ్రామపంచాయతీకి 60,000 లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ ను మంజూరు చేయాలని స్థానిక సర్పంచ్ బైరం లక్ష్మి కృష్ణ సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డికి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రానికి ప్రస్తుతం సరఫరా అవుతున్న మిషన్ భగీరథ, కృష్ణా నది జలాలు, చేతిపంపుల ద్వారా అందిస్తున్న త్రాగునీరు గ్రామ, పరిసర ఆవాస ప్రాంత ప్రజల అవసరాలకు సరిపోకపోవడంతో తీవ్ర మంచినీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా పారిశుధ్య నిర్వహణలో భాగంగా పలు వీధుల్లోని చెత్త సేకరణకు ర్యాలీ ఆటో ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగమణి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ యాక్షన్ ప్లాన్ ఈవి వాహన లబ్దిదారుల ధరఖాస్తులు పరిశీలన

నాగార్జునసాగర్ ప్రభాతవార్త మే 13

నందికొండ మున్సిపాలిటీ లో ఎస్సీ యాక్షన్ ప్లాన్ 202526 లో భాగంగా టూ వీలర్,త్రీ వీలర్ ఈవి వాహనాల కోసం ధరఖాస్తూ చేసుకున్న అభ్యర్థులకు బుధవారం మున్సిపాలిటీ కమిషనర్ ఏ. అశోక్ రెడ్డి ఇంటర్వ్యూ నిర్వహించారు.సకాలంలో వచ్చిన అభ్యర్థుల సర్టిఫికెట్స్ ను పరిశీలించారు. దరఖాస్తూ చేసుకున్న అభ్యర్థుల ఎంపిక మధ్యవర్తి ప్రేమేయం లేకుండా పారదర్శకంగా పైరవీలకు ఎటువంటి చోటు లేకుండా జరుగుతుందని అలాగే మొత్తం అభ్యర్థులు 23 మంది ఇంటర్వ్యూ కు హాజరు కాగా టూ వీలర్ కు 11,త్రీ వీలర్ కు 12 మంది దరఖాస్తూ చేసుకోవటం జరిగిందని మరో నాలుగు రోజులలో మొత్తం ప్రక్రియ పూర్తి అవుతుందని తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచండి: జిల్లా కలెక్టర్

**కోదాడ, మే 13, ప్రభాతవార్త :**

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా ఎస్పీ కె. నరసింహాతో కలిసి ఆయన మునగాల మండలంలోని బాలాజీ రైస్ మిల్, కోదాడ మండలంలోని శ్రీ వాసవి మాతా రైస్ మిల్, శ్రీ ధనలక్ష్మి పార్ బాయిల్డ్ రైస్ మిల్, అనంతగిరి మండలంలోని పద్మావతి, వెంకటేశ్వర, లక్ష్మి రైస్ మిల్లులను సందర్శించారు. మిల్లులలో జరుగుతున్న ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పరిస్థితిని వివరించారు. జిల్లాలో ఈ సీజన్‌లో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేయగా, ప్రస్తుతం 3 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల వరకు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటివరకు 2 లక్షల 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించడం జరిగిందన్నారు. మిగిలిన ధాన్యాన్ని త్వరితగతిన సేకరించి, బ్యాగింగ్ పూర్తి చేసి మిల్లులకు చేర్చేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు. ధాన్యం సేకరణను వేగవంతం చేసేందుకు పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల సమన్వయంతో కొనుగోలు కేంద్రాల వద్ద తగినన్ని లారీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మిల్లుల వద్ద అన్ లోడింగ్ సమస్యలు తలెత్తకుండా అదనపు గోదాములను గుర్తించామని, హమాలీల సంఖ్యను రెండింతలు పెంచి పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. కోదాడ, హుజూర్ నగర్ ప్రాంతాల్లోని మిల్లులతో సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి తరుగు పేరుతో కోతలు విధిస్తే సహించేది లేదని మిల్లర్లను హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకునేందుకు సివిల్ సప్లై మరియు రెవెన్యూ అధికారులతో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ మోహన్ బాబు, ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దారులు సరిత, సంతోష్ కిరణ్, హిమబిందు మిల్లుల యజమానులు పాల్గొన్నారు.






## ఇందిరమ్మ ఇండ్లతో కల నెరవేరింది.....



**చండూరు, మే13, ప్రభావార్త:**

మున్సిపాలిటీలో గల 7వ వార్డుకు చెందిన జెల్ల నాగరాజు నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం చంబుధవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ పేదల సొంత ఇంటి కల నెరవేర్చే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎన్నో కుటుంబాలకు సంతోషాన్ని అందిస్తుందని అన్నారు. ప్రజా పాలనలో ప్రజల ఇందిరమ్మ ఇండ్ల కోరిక నెరవేరిందని అన్నారు నూతన గృహప్రవేశం చేసిన జెల్ల నాగరాజు దంపతులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు బుషిపాక వాసు, జెల్ల ధనమ్మ శ్రీనివాసులు, కోడి సుష్మ వెంకన్న, కోఆప్షన్ సభ్యులు, మొగుదాల సత్తమ్మ వెంకన్న, షేక్ సలీమా షరీఫ్, వార్డ్ ఆఫీసర్స్ జి. శ్రీరాములు, బి. సాయిరాం, బిల్ కలెక్టర్ జి. రమేష్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**మర్రిగూడ, మే13, ప్రభాతవార్త:**

శివన్నగూడెం వాస్తవ్యులు మోరే నర్సింహా ముదిరాజ్ ప్రథమ పుత్రిక మోరే వైష్ణవి వివాహం బుదవారం విజయ గార్డెన్‌లో జరిగింది. కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు వివాహ వేడుకకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు శివన్నగూడెం గ్రామ సర్పంచ్ రాపోలు గిరి, మర్రిగూడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మేతరీ యాదయ్య, గ్రామ యాత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు ముడిగే నర్సింహా, 3వ వార్డ్ మెంబర్ పూల సతీష్, గ్రామస్తులు వరికుప్పల ఎల్లయ్య, జిల్లగొని నరసింహ, ఊరిపక్క మహేందర్, నందికంటి శేఖర్ రెడ్డి సత్తయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**నాంపల్లి, మే13, ప్రభాతవార్త:**

వడ్డేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీరాముని ఆలయంలో బుధవారం విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛరణల మధ్య ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆలయఅభివృద్ధికి గ్రామస్తులు ఐక్యంగా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు, పాలకవర్గ సభ్యులు ఆలయ కమిటీ చైర్మన్, సర్పంచ్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెంకటయ్య, గ్రామ సర్పంచ్ జంపాల లక్షీ ్మ సైదులు, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, ఎడిదొడ్ల రవీందర్ రెడ్డి, మాజీ మండల రైతు కమిటీ చైర్మన్, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద

## విద్యా వారోత్సవాలు

**మునుగోడు, మే13, ప్రభాతవార్త:**



మునుగో రైతు వేదికల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల11నుండి ప్రారంభమైన విద్యా వారోత్సవాలు 17వ తేదీవరకు జరుగనున్నాయి. బుధవారం నియోజకవర్గస్థాయి సర్పంచుల, మున్సిపల్ చైర్మన్‌ల ఒకరోజు శిక్షణా కార్యక్రమం సమావేశం స్థానిక రైతు వేదిక నందు నిర్వహించారు. ఈ సమావేశానికి చండూరు ఆర్డిఓ శ్రీదేవి, మునుగోడు నియోజకవర్గంలోని మునుగోడు, చండూరు, నాంపల్లి, మర్రిగూడ, గట్టుపల్‌మండలాల ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, ఎంఈవోలు, గ్రామ సర్పంచులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచులకు విద్యాశాఖలో విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలపై పూర్తిగా అవగాహన కల్పించడం జరిగిందని ఆర్డీవో తెలిపారు. సర్పంచులు తమకున్న సందేహాలను అడిగి సమాచారాన్ని తెలుసుకున్నారు. ఆర్డిఓ శ్రీదేవి మాట్లాడుతూ ప్రతి గ్రామ సర్పంచ్ పాఠశాలల మీద పూర్తి అవగాహన కల్పించుకొని పాఠశాలలకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని అన్నారు., గ్రామంలోని విద్యార్థులు అందరూ కూడా పాఠశాలలో చేరే విధంగా చూడాలని గ్రామ సర్పంచులను కోరారు. బడి యొక్క పూర్తి బాధ్యత గ్రామ సర్పంచ్‌దే అని, బడికి వారి యొక్క సేవలు ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎంపీడీవో గంగుల యుగేందర్‌రెడ్డి, మునుగోడు ఎమ్మార్వో నేలపట్ల నరేష్, వివిధ మండలాల ఎంపీడీవోలు, ఎంఈఓలు టీ. మల్లేశం, సుధాకర్ రెడ్డి, మల్లికార్జునరావు, అమృతాదేవి, శారద, ఎమ్మార్సీ, సియార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరి భౌతిక దేహానికి నివాళులర్పించిన ఆరేళ్ల



**మునుగోడు, మే13, ప్రభాతవార్త:**

మునుగోడు గ్రామానికి చెందిన పందుల గిరి బుధవారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు వారి ఇంటికి వెళ్లి గిరి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజలకు చేసే సేవలు నచ్చి, ఆయన అభిమానిగా ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బ గోపాల్, పందుల పర్వతాలు, పందుల అశోక్, పందుల సైదులు పందుల పాపయ్య, సునీల్, సులేమాన్, బోయపర్తి యాదయ్య, నారపాక గాలి బాబు, పందుల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన షాపులను ప్రారంభించిన సర్పంచ్

**కొండమల్లేపల్లి, మే13, ప్రభావార్త:**



పట్టణం జెబిరోడ్డులో వ్యాపార సముదాయాలకు అనుగుణంగా మేజర్ గ్రామపంచాయతీకి సంబంధించిన 4 షాపులను బుధవారం సర్పంచ్ యుగేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ షాపులను అద్దెకు ఇవ్వడం జరుగుతుందని, వ్యాపారస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవో డాకునాయక్, ఉప సర్పంచ్ కొడిదల పద్మ వెంకటయ్య, వార్డు మెంబర్లు బూడిద మంజుల మల్లేష్‌యాదవ్, ఎలిమినేటి సాయి, ముచ్చర్ల మాధవి కరుణాకర్, బత్తుల మమత విజయ్, ఊర నరేష్, ఎండి నజీర్ మౌలానా, గంట మల్లేష్, బుడిగె శంకర్, బిజిలి లింగం, వస్కులస్వప్న శ్రీనివాసులు, ఏ. పూజవెంకటేష్, పర్వతం కొండల్, వస్కుల బక్కులయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది లక్ష్మణ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలను పెంపొందించాలి...

**మునుగోడు, మే13, ప్రభాతవార్త:**



ప్రజల భాగస్వామ్యంతో నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలను పెంపొందించాలని డీఆర్డిఓ వై. శేఖర్ రెడ్డి అన్నారు. "జలసంచాయ్ జన భాగీధారీ" కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని కల్వకుంట్ల, చోల్లేడు గ్రామాలలో కళాజాత బృందం ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా చైతన్య, నీటి సంరక్షణ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా కేంద్ర ప్రభుత్వం ప్రజల భాగస్వామ్యంతో అమలుపరుస్తుందని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో వర్షపు నీటిని ఒడిసిపట్టే నిర్మాణాలను చేపట్టాలన్నారు. వర్షపు నీటితో చెరువులు, కుంటలను నింపి వాటికి పునర్జీవం పోయాలని. బావుల ద్వారా భూగర్భ జలాలను పెంపొందించి మొక్కలను నాటి, పచ్చదనం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడి. నరసింహారావు, కల్వకుంట్ల, చొల్లేడు గ్రామాల సర్పంచులు సింగపంగా లక్ష్మమ్మ, కదిరి లింగయ్య, ఏపీఎం భాస్కర్, ఏపీవో శ్రీనివాస్, ఈసీ మల్లేష్, సిటీఏ శివ, సిసి మల్లేశ్వరి, ప్లాంటేషన్ సూపర్వైజర్ యాదగిరి, టెక్నికల్ అసిస్టెంట్లు నాగరాజు, నాగమణి, పంచాయతీ కార్యదర్శులు మమత, పుష్ప, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# మంత్రి బండి సంజయ్ నైతిక బాధ్యతగా వెంటనే రాజీనామా చేయాలి

## తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు

## గాజులు సుకన్య శ్రీనివాస్



**నకిరేకల్ ,ప్రభాతవార్త, మే 13** కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ 17 సంవత్సరాల మైనర్ బాలిక మీద అత్యాచారయత్నానికి పాల్పడడం అత్యంత హేయమైన దుర్మార్గమైన చర్య అని ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తు అతనిపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఫోక్సో లాంటి కఠినమైన కేసులు విధించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు, నకిరేకల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్ర రక్షణ శాఖలో సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ మహిళలకు రక్షణ కల్పించవలసింది పోయి నేయస్థుడైన తన కొడుకుని కేసు నుంచి తప్పించాలని చూస్తున్నాడన్నారు భేటీ బచావో బేటి పడావో అంటూ గొప్ప గొప్ప మాటలు చెప్పే బిజెపి నాయకులు నాయకులు మైనర్ బాలికపై జరిగిన అన్యాయానికి మోనం వహిస్తున్నారన్నారని మండిపడ్డారు. బండి సంజయ్ కుమారుడిని జైలుకు పంపే వరకు, మైనర్ బాలిక కుటుంబానికి భద్రత కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు వెంటనే నేరస్తుడిని అరెస్టు చేసి శిక్షించాలని బాలిక కుటుంబానికి న్యాయం జరగాలని అన్నారు. హిందూ ధర్మం హిందూ దేశం భరతమాత జై అంటూ నినాదాలు చేసే బండి సంజయ్ ఆయన సొంత కుమారుడికి నైతికత నేర్పకపోవడం సిగ్గుచేటన్నారు. బండి సంజయ్ కుమారుడిపై గతంలో పలు ఆరోపణలు ఉన్నా కేసులు నమోదు కాకుండా అధికారాన్ని అడ్డం పెట్టుకొని బయటపడాలని చూస్తున్న బండి సంజయ్ తన ఎంపీ పదవికి, కేంద్ర మంత్రి పదవికి రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వం విద్యారంగా అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుంది

## ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే వేముల వీరేశం





**నకిరేకల్, ప్రభాతవార్త ,మే 13** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నకిరేకల్ పట్టణంలోని సాయిబాబా ఆలయ మందిరంలో నిర్వహించిన"విద్యా రంగం పై" అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, ప్రజలు పాల్గొని విద్యా రంగ అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం శాలిగౌరారం మండల ప్రభుత్వ పాఠశాల టాపర్ విద్యార్థినులు శేషరాజుపల్లి నవ్య, శేషరాజుపల్లి చందన , లను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం అభినందించి మెమొంటో అందజేశారు అలాగే నకిరేకల్ మండలం కడపర్తి గ్రామంలో రూ. 200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆధునిక విద్యా సదుపాయాలు, నాణ్యమైన బోధన అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ బిక్షపతి నకిరేకల్ మార్కెట్ చైర్మన్ గుత్త మంజుల .మాధవరెడ్డి ఎం,ఈ,ఓ ,లు. నాగయ్య, సైదులు, ఇటుకలపాడు సర్పంచ్ ,ఇంద్రకంటి సుమలత శ్రీనివాస్ ,తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్, రాఘవరెడ్డి, చౌగోని శ్రీనివాస్ గౌడ్ ,లింగాల వెంకన్న, నియోజకవర్గం ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

## భూపతి శ్రీనివాస్ బీసీ ఉద్యమ నాయకులు



**శాలిగౌరారం, ప్రభాతవార్త, మే 13** మైనర్ బాలికకు మాయ మాటలు చెప్పి లోబర్చుకొని లైంగిక దాడి చేసిన కేసులో బండి సంజయ్ కొడుకు పై ఫోక్సో కేసు పెట్టి వెంటనే అరెస్టు చేయాలని శాలిగౌరారం బీసీ ఉద్యమ నాయకులు భూపతి శ్రీనివాస్ ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని కొడుకును తప్పించి కాపాడుకోవాలని ప్రయత్నంలో బాలిక తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేసిన కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. సామాన్యునికి ఒక న్యాయం కేంద్రమంత్రి కొడుకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. ఇలాంటి కేసులో ఒక సామాన్య యువకుడు ఉంటే థర్డ్ డిగ్రీ చేసి చిత్రహింసలు పెట్టి లేని సెక్షన్ల కింద కూడా కేసులు బనాయించి జైలుకు పంపే పోలీసు వ్యవస్థ, ప్రభుత్వాలు రాజకీయ పలుకుబడి ఉన్న వాళ్లకు మాత్రం నోటీసులు ఇచ్చి రాచ మర్యాదలు చేసుకుంటూ దోషులను కేసు నుండి కాపాడాలని చూస్తున్నారని అన్నారు. మా బిడ్డపై అఘాయిత్యం జరిగిందని బాధితులు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించినప్పటికీ ఇప్పటివరకు బండి భగీరథ పై కేసు నమోదు చేయకుండా కాలయాపన చేస్తూ బాధితులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఇప్పటికైనా బండి భగీరథ్ ని అరెస్ట్ చేసి చేసి కఠినంగా శిక్షించి బాలికకు న్యాయం చేయాలని అన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు టియుడబ్ల్యూజే ఐజేయు తోనే సాధ్యం

**చిట్యాల, మే 13, ప్రభాతవార్త**

జర్నలిస్టుల సమస్యలు టియుడబ్ల్యూజే ఐజేయు సంఘం వల్లే పరిష్కారం అవుతాయని జర్నలిస్టులంతా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు లో సభ్యత్వం తీసుకోవాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏళ్ల బయన్న అన్నారు. బుధవారం యూనియన్ మండల శాఖ సర్వసభ్య సమావేశం, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా క్లబ్ కార్యదర్శి పెద్ది నరేందర్ తో కలిసి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం నుండి మండల కేంద్రాల వరకు పనిచేసే జర్నలిస్టులకు అధిక సంఖ్యలో అక్రిడియేషన్ కార్డుల మంజూరుకు ఎనలేని కృషి చేసిన సంఘం టీయుడబ్ల్యూజే ఐజెయు అని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కోసం సంబంధిత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో యూనియన్ నాయకులు చర్చలు జరుపుతున్నారని, త్వరలోనే అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు మంజూరవుతాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం సమస్యల పరిష్కారంలో తమ యూనియన్ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని జర్నలిస్టులందరూ సభ్యత్వాలను స్వీకరించాలని బయన్న విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు మెండే వెంకన్న, పోకల కరుణాకర్, కోశాధికారి చెరిపల్లి శ్రీనివాసులు, నాయకులు మిరియాల ప్రకాష్, ఏళ్ల వెంకన్న, కూనూరు మధు, అమరోజు వెంకన్న, జిట్ట మల్లేష్, సురేపల్లి సూర్యనారాయణ, పాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.






# అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహకారం అందించాలి

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 13**



రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కొరకు అమలు చేస్తున్నటువంటి ఎస్సీ కార్పొరేషన్ లోన్లకు సంబంధించి అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలన బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. నార్కట్ పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అధ్యక్షతన అన్ని బ్యాంకుల మేనేజర్లు మరియు ఎస్సీ కార్పొరేషన్ డిపార్ట్మెంట్ రిప్రెసెంటేటివ్స్ లైన్ డిపార్ట్మెంట్స్, డిఆర్డిఏ రిప్రెజెంటేటివ్ సమక్షంలో ఎస్సీ కార్పొరేషన్ లోన్ వెరిఫికేషన్ ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. ఇంటర్వ్యూలకు అమ్మన బోలు, బి వెల్లంల అక్కెన పల్లి, ఏపీ లింగోటం, ఔరవాణి గ్రామ పంచాయతి లకు సంబంధించిన దరఖాస్తుదారులు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరికి ఆర్థిక సహకారం అంది ఇలా చూడాలని బ్యాంక్ అధికారులను కోరారు.

# హెల్త్ స్క్రీనింగ్ టెస్ట్‌తో మహిళల ఆరోగ్యం కాపాడుకోవచ్చు

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 13**



సమయానుసారంగా హెల్త్ స్క్రీనింగ్ టెస్ట్ చేసుకోవడం ద్వారా ఏదైనా ఆరోగ్య రుగ్మతలను ముందుగానే తెలుసుకొని సరైన చికిత్స పొందడానికి అవకాశం ఉంటుంది కాబట్టి డిపిఎం రామలింగయ్య వైద్య అధికారులు అన్నారు. బుధవారం నార్కెట్పల్లి మండలం, నల్లగొండ జిల్లా లో మహిళా సంఘ సభ్యులకు హెల్త్ స్క్రీనింగ్ టెస్ట్, ఈ ఆరోగ్యం ఆప్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఈ ఆరోగ్యం యాప్ పై శిక్షణ ఏర్పాటు చేసి విఓఏ లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో డీపీవో విష్ణు, డిడిఎం సత్య, నార్కెట్పల్లి పీహెచ్ సి వైద్య అధికారి డా .విజయ్ కుమార్, అక్కెనపల్లి పీహెచ్సి డా . వరూదిని, ఏపీఎం జీడికల్లు, సీసీలు, శ్రీనివాస్, రమాదేవి, అహ్మదున్నిసా బేగం, మరియు విఓఏ లు పాల్గొన్నారు.

# జానమ్మకు నివాళులు అర్పించిన రవీందర్

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 13** మండలంలోని పల్లె పహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మాజీ సర్పంచ్ తోడుసు జానమ్మ అకాల మరణం చెందారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఆయన వెంట చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ తొడుసు వీరయ్య యాదవ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహ యాదవ్, ముక్కామల శేఖర్ యాదవ్, పల్లె పహాడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గుండెల సత్తమ్మ, వార్డు సభ్యులు సైదిరెడ్డి వెంకన్న, సత్తయ్య, వెంకటయ్య, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఆమె మృతదేహానికి నివాళులర్పించారు.

# బండి భగీరథ్‌ను అరెస్టు చేసి వెంటనే రిమాండ్ చేయాలి

**బండి సంజయ్ ను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి**

**ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా జిల్లా కమిటీల డిమాండ్**



**నల్గొండ టౌన్ మే 13 ప్రభాత వార్త:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఈరోజు సుభాష్ విగ్రహం వద్ద బండి భగీరథని అరెస్టు చేసి రిమాండ్ చేయాలని బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రబావతి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లా డుతూ.. వెంటనే బండి భగీరథ్ ను అరెస్టు చేసి రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డగాని ప్రభుత్వం ఏమాత్రం చర్యలు తీసుకోకుండా బండి సంజయ్ తనయుడికి కొమ్ము కాస్తూ ప్రభుత్వ చట్టాలను ఉల్లంఘిస్తున్నట్టు ప్రత్యక్షంగా కనిపిస్తుంది. అధికార బలంతో తమ కొడుకు చేసిన తప్పుల్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం బండి సంజయ్ చేస్తున్నారని, అధికార అహం కారంతో మహిళల భద్రతను బండి సంజయ్ తాకట్టు పెడతారని ప్రశ్నించారు. ఫోక్సో కేసు నమోదైన బీజేపీ నాయకత్వం స్పందించడం లేదు రాష్ట్రంలో ఎక్కడైనా అల్లర్లు సృష్టించడం, మతోన్మాదం పేరుతో గొడవలు చేయడం మాత్రమే బిజెపి నైజామా? దేశంలో చట్టాన్ని భద్రతను కాపాడాల్సిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ఇంట్లోనే చట్టాన్ని ఉల్లంఘించడం సమాజానికి ఏం సందేశాన్నిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కుమారుడిపై ఫోక్సో లాంటి తీవ్రమైన కేసు నమోదు అవుతుంటే ఏ నైతిక విలువలతో తన కేంద్ర మంత్రి పదవిలో కొనసాగుతున్నారు. ప్రభుత్వ పదవిలో ఉండి ప్రజలు సిగ్గుపడే పని చేసిన తన కొడుకుని సమర్ధించుకొస్తున్న బండి సంజయ్ తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలి. ప్రత్యక్షంగా మైనర్ బాలిక తల్లి ఫిర్యాదు చేసిన గాని రాష్ట్ర ప్రభుత్వం చలనం లేకుండా పోలీస్ యంత్రాంగం బండి సంజయ్ కి కొమ్ముకాస్తూ అన్యాయానికి గురి అయిన అమ్మాయికి ఏమాత్రం న్యాయం చేయకుండా పోలీసులు ,ప్రభుత్వం వ్యవ హరిస్తుందని వారు ప్రభుత్వం పైన మండి పడ్డారు. ఇప్పటికైనా భగీరథ్ ను అరెస్టు చేసి రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు . అన్యాయానికి గురైన మైనర్ బాలిక కుటుంబానికి భద్రత కల్పించాలని, బండి భగీరథ్ గతంలో మహేంద్ర యూనివర్సిటీలో ర్యాగింగ్ చేయడం మరియు డ్రగ్స్ తీసుకోవడం చెడు అలవాట్లతో తన తండ్రి అండతో ఇష్టం వచ్చినట్టు వ్యవహరించడం గతంలో సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిన పరిస్థితి నెలకొందని వారు అన్నారు. ఆమె కుటుంబానికి బెదిరింపులు బండి సంజయ్ అనుచరుల నుండి వస్తున్నాయని, కావున ఆమెకి రక్షణ కల్పించాలి, సమగ్ర విచారణ జరిపించాలని లేనియెడల డీజీపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కట్టె లింగ స్వామి, ఎస్ఎఫ్ఐ నల్లగొండ డివిజన్ కార్యదర్శి మారుపాక కిరణ్, నవదీప్, స్పందన, శిరీష, కావ్య, కల్పన, రాధిక, కళ్యాణి పాల్గొన్నారు.

# ఎన్ జి కళాశాల డిగ్రీ ప్రవేశాల ఆన్ లైన్ ప్రక్రియ ప్రారంభం

**నల్గొండ టౌన్ మే13, ప్రభాత వార్త:**



నల్గొండ పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి) లో 202627 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ (యూజీ) కోర్సుల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైందని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. పరంగి రవికుమార్ తెలిపారు. బుధవారం ప్రగతి పాలన విద్యా వారోత్సవాలలో భాగంగా అడ్మిషన్ బ్యానర్ ను, పోస్టర్ ను అధ్యాపకులతో కలిసి ఆవిష్కరించారు. దోస్త్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా విద్యార్థులు తమకు నచ్చిన కోర్సుల్లో చేరవచ్చని ఆయన పేర్కొన్నారు. కళాశాలలో బి.ఏ, బి.కాం, బి.ఎస్సీ వంటి సంప్రదాయ కోర్సులతో పాటు ఆధునిక అవసరాలకు అనుగుణంగా డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్, బిజినెస్ అనలిటిక్స్ వంటి రీస్ట్రక్చర్డ్ కోర్సులను కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బి.ఏ (సీబీసీఎస్) హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, తెలుగు/ఇంగ్లీష్ వంటి వివిధ కాంబినేషన్లు.బి.కాం కంప్యూటర్ అప్లికేషన్స్, బిజినెస్ అనలిటిక్స్, బ్యాంకింగ్ అండ్ ఇన్సూరెన్స్.బి.ఎస్సీ (ఫిజికల్ అండ్ లైఫ్ సైన్సెస్) మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ, జువాలజీతో పాటు మైక్రో బయాలజీ, బయో టెక్నాలజీ కోర్సులు.ప్రొఫెషనల్ కోర్సులు బిబిఏ మరియు బిసిఏ ఈ నెల 14వ తేదీన సీట్ల కేటాయింపు జరుగుతుందని అన్నారు. ఈ నెల 15వ తేది నుండి 23 వరకు ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో ఇంటర్మీడియట్ మెమో, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం (0104 2026 తర్వాత తీసుకున్నది), ఫోటో మరియు ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్ తప్పనిసరి అని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు నేరుగా కళాశాల హెల్ప్ లైన్ సెంటర్ లో సంప్రదించవలసిందిగా కోరారు. దోస్త్ కో ఆర్డినేటర్: 9989897566, టెక్నికల్ అసిస్టెంట్ 9985824737, 9394738401 నెంబర్లకు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ బత్తిని నాగరాజు, తెలుగుశాఖ అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్ వివిధ విభాగాల అధ్యక్షులు డా. భట్టు కిరీటం, డా. వై వి ఆర్ ప్రసన్న కుమార్, లెఫ్టినెంట్ సుధాకర్, ఎన్. కోటయ్య, నాగరాజు, శివరాణి ఇతర అధ్యాపకులు, పాల్గొన్నారు.

## పదిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే



**చిట్యాల రూరల్, మే 13, ప్రభాతవార్త :** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థి బత్తుల శశాంక్ పదవ తరగతిలో 561 మార్కులు సాధించి పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా ఆయనను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విద్యార్థిని ఘనంగా సన్మానించి, ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం,స్నాక్స్, రాగిజావ వంటి పోషకాహారాన్ని అందిస్తున్నదని తెలిపారు. విద్యతో పాటు క్రీడారంగంలో కూడా ప్రభుత్వం విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తోందన్నారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ కాటం వెంకటేశం, ఎంఈఓ పానుగోత్ సైదానాయక్, బత్తుల చిన్న మల్లయ్య పాల్గొన్నారు.

## గిరి కుటుంబాన్ని ఆదుకున్న టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్

**నల్గొండ టౌన్ మే 13, ప్రభాత వార్త:**



గుండె పోటుతో మరణించిన నాగార్జున ప్రభుత్వ కళాశాల లెక్చరర్ గొడుగు గోవర్దన్ గిరి మరణాంతరం అతని కుటుంబాన్ని ఆదుకొనుటకు నాగార్జున ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కళాశాల సిబ్బంది నుంచి రూ. 2,57,600/ రూపాయలను, స్టేట్ గెస్ట్ యూనియన్ నుంచి రూ. 50,000/ రూపాయలను సేకరించారు. సేకరించిన రూ. 3,07,600/ రూపాయలను నివేష్ ప్లస్ పాలసీ ద్వారా అతని కూతురు గొడుగు సాయి రాఘవి పేరుమీద ఫిక్స్ డ్ డిపాజిట్ చెయ్యడం జరిగినది. గొడుగు గోవర్ధనగిరి కుటుంబాన్ని సర్జరీ సమయంలో మరియు మరణాంతరం ఆదుకున్న బోధన , బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నల్లగొండ వార్త

## ధాన్యం సేకరణ సమీక్షకు హాజరు కానున్న నలుగురు రాష్ట్ర మంత్రులు

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.**



**నల్గొండ ,ప్రతినిధి ,ప్రభాతవార్త, మే 13** రబీ ధాన్యం సేకరణ లో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించడం తో పాటు, ఉమ్మడి నల్గొండ జిల్లా ధాన్యం సేకరణ పై సమీక్షించేందుకు గాను రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ,రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల మంత్రి , జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రులు గురువారం ఉదయం హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి ఉదయం 10 గంటల 40 నిమిషాలకు నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానం చేరుకుంటారు, అనంతరం 10 గంటల 45 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తారని తెలిపారు. అనంతరం ఉదయాదిత్య భవన్లో మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు ఉమ్మడి నల్గొండ జిల్లా ధాన్యం సేకరణ, నిర్వహణపై ఉమ్మడి నల్గొండ జిల్లా కలెక్టర్లు, ధాన్యం సేకరణకు సంబంధించిన అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని ఆయన తెలిపారు

## ఎమ్మెల్యే వీరేశంపై అసత్యం మాటలు సహించేది లేదు

**మండల పార్టీ అధ్యక్షుడు కంప సాటి శ్రీనివాస్ యాదవ్**



**కేతపల్లి ప్రభాతవార్త మే 13** మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పదేపదే కాంగ్రెస్ పార్టీపై బురద చల్లుతున్నాడని, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంపై, కాంగ్రెస్ పార్టీపై అసత్యపు మాటలు మాట్లాడుతున్నారని మండల పార్టీ అధ్యక్షులు కంప సాటి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చీకటి గూడెం గ్రామంలో జరిగిన సంఘటనపై హంగామా చేసిన చిరుమర్తి లింగయ్య అసత్య ప్రచారాలు చేయడం భావ్యం కాదని అన్నారు. అక్కడ జరిగినది వ్యక్తిగత గొడవలని కుటుంబంలో గత పది సంవత్సరాలుగా స్థల విషయమే జరుగుతున్న గొడవ అని అన్నారు. ఇది కుటుంబానికి సంబంధించిందని పార్టీకి ఎలాంటి సంబంధం లేదని అన్నారు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఇది పార్టీ గొడవ కాదని ఆయన తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంజుల మాధవరెడ్డి ఇనుపాముల సర్పంచ్ బొజ్జ సుందర్, కేతేపల్లి సర్పంచ్ బీరం జాన్ రెడ్డి, చీకటి గూడెం సర్పంచ్ పూర్ణచందర్రావు, ఎడ్ల రమేష్, ఎడ్ల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

# చేసేది చిరుద్యోగం చేతికి రాని వేతనాలు

### అర్థాకలితో అలమటిస్తున్న గ్రామ రెవిన్యూ అసిస్టెంట్లు

### మూడు నెలలుగా ఆగిన వేతనాలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో విధులు నిర్వహిస్తున్న గ్రామ రెవిన్యూ అసిస్టెంట్లు (వీఆర్ఏలు) తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నారు. ఇప్పటికే అరకొర వేతనాలతో జీవనం సాగిస్తున్న వీరికి గత మూడు నెలలుగా జీతాలు నిలిచిపోవడంతో కుటుంబా ల పరిస్థితి దయనీయంగా మారింది. చేతికి వచ్చే స్వల్ప వేతనం కూడా ఆగిపోవడంతో వీఆర్ఏ కుటుంబాలు అర్ధాకలితో రోజులు నెట్టుకొస్తున్నాయి. ప్రభుత్వ పనులన్నీ భుజాన వేసుకుని పనిచేస్తున్న తమకు కనీస వేతన భద్రత కూడా లేకపోవడం పట్ల వీఆర్ఏలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో మొత్తం 408 మంది గ్రామ రెవిన్యూ అసిస్టెంట్లు విధులు నిర్వహిస్తున్నారు. అందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 160 మంది, సూర్యాపేట జిల్లాలో 80 మంది, నల్గొండ జిల్లాలో 160 మంది చొప్పున పనిచేస్తున్నారు. ఈ ముగ్గురు జిల్లాల పరిధిలో పనిచేస్తున్న వీఆర్ఏలకు వరుసగా మూడు నెలలుగా వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నెల జీతంపైనే ఆధారపడే కుటుంబాలు ఇప్పుడు అప్పులు చేసి బతుకుదెరువు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామస్థాయిలో రెవిన్యూ శాఖకు సంబంధించిన ప్రతి కీలక కార్యక్రమంలో వీఆర్ఏల పాత్ర అత్యంత ముఖ్యమైనది. భూ వివాదాల పరిష్కారం, పంచనామాలు, ధరణి సమస్యల పరిశీలన, పంట నష్టాల అంచనాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ఎన్నికల విధులు, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, అధికారుల పర్యటనల ఏర్పాట్లు వంటి ఎన్నో బాధ్యతలను వీరే నిర్వహిస్తున్నారు. ఉదయం నుంచి రాత్రివరకు అధికారుల ఆదేశాల మేరకు నిరంతరం విధుల్లో ఉండాల్సి వస్తోందని వీఆర్ఏలు చెబుతున్నారు. గ్రామాల్లో ఏ ప్రభుత్వ కార్యక్రమం జరిగినా ముందుండి పని చేసే తమను మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో పిల్లల చదువులు, ఇంటి అద్దెలు, కరెంటు బిల్లులు, వైద్య ఖర్చులు, నిత్యావసరాల కొనుగోళ్లు అన్నీ భారంగా మారాయని వీఆర్ఏ కుటుంబాలు వాపోతున్నాయి. కొందరు బంధువుల వద్ద అప్పులు చేస్తుండగా, మరికొందరు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి వచ్చిందని చెబుతున్నారు. కొంతమంది కుటుంబ సభ్యుల బంగారం తాకట్టు పెట్టి ఇంటి ఖర్చులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. అప్పుల ఊబిలో కూరుకుపోయిన వీఆర్ఏలు ఇప్పుడు మానసిక ఒత్తిడితోనూ సతమతమవుతున్నారు. తమకు ప్రభుత్వం అప్పగించే పనులు మాత్రం ప్రభుత్వ ఉద్యోగుల స్థాయిలోనే ఉంటున్నాయని, కానీ వేతనాల విషయంలో మాత్రం నిర్లక్ష్యం కొనసాగు తోందని వీఆర్ఏలు మండి పడు తున్నారు. గ్రామాల్లో రెవిన్యూ వ్యవస్థ సజావుగా నడవడంలో తమ సేవలు కీలకమని, అయినప్పటికీ కనీస గౌరవం కూడా దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో జీతాలు రాకపోవడం వల్ల కుటుంబాల్లో కలహాలు పెరుగు తున్నాయని, పిల్లల భవిష్యత్తుపై ఆందోళన పెరిగిందని చెబుతున్నారు. పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలను వెంటనే విడుదల చేసి తమ కుటుంబాలను ఆదుకోవాలని వీఆర్ఏలు ప్రభుత్వాన్ని వేడు కుంటున్నారు. సమస్య పరిష్కారంలో ఆలస్యం జరిగితే ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు వీఆర్ఏ సంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు. గ్రామాల్లో ప్రభుత్వ యంత్రాంగానికి వెన్నెముకలా పనిచేస్తున్న తమను ఇకనైనా ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

## రావిపహాడ్ తండాలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే





**బీబీనగర్,13 ప్రభాతవార్త:** మండలంలోని రావి పహాడ్ తండాలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో సాంప్రదాయాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలను ఐక్యంగా నిలుపుతాయని అన్నారు. గ్రామాభివృద్ధి తో పాటు సాంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు గోలి పింగల్ రెడ్డి,పొట్టోల్ల శ్యామ్ గౌడ్, సర్పంచ్ భానోత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు:మండలంలోని రాయపాడు తండాలో జరిగిన బొడ్రాయి పండుగలో భాగంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు ఆర్యవైశ్య జిల్లా మహాసభ అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్, శేఖర్ గౌడ్, కొంతం లింగయ్య గౌడ్, సర్పంచ్ బానోత్ శంకర్ నాయక్, సంకూరి నాగరాజు, జక్కి నగేష్, దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ గౌడ్, వెంకటేష్ గౌడ్ దేవరకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహణ

**అడ్డగూడూరు, మే 13 (ప్రభాత వార్త):**



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా టిబి ముక్త భారత్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఎన్‌టీఈపీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ సందర్శించి ప్రజలకు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. మొబైల్ ఎక్స్‌రే యూనిట్ ద్వారా క్షయవ్యాధి నిర్ధారణ కోసం స్క్రీనింగ్ నిర్వహించి, అనుమానితులకు కఫ పరీక్షలు చేపట్టారు. అవసరమైన వారికి చికిత్స అందించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ శిబిరంలో మొత్తం 211 మంది ఓపీ సేవలు పొందగా, 162 మందికి ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. 33 మంది నుంచి కఫ నమూనాలు సేకరించినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భార్గవి మెడికల్ ఆఫీసర్‌తో పాటు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇతర రాష్ట్ర కార్మికుల వేలిముద్రలు తప్పనిసరి

### సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్

**భువనగిరి రూరల్ మే 13 ప్రభాతవార్త** జిల్లా ఎస్పీ అక్షాంష్ యాదవ్ సూచనల మేరకు, ఇటీవల హైదరాబాద్ లో జరిగిన వరుస సంఘటనల నేపథ్యంలో బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాంశ యాదవ్ సూచనల మేరకు భువనగిరి పట్టణ కేంద్రంలోని_షాపులు,హోటల్లు, రిసార్ట్స్ లవద్ద ఇతర రాష్ట్రాల ( నేపాల్, బీహార్ ఒరిస్సా జార్ఖండ్ ఇతర రాష్ట్రాలక సంబంధించి పని చేయు కార్మికుల యొక్క సమాచారాన్ని పట్టణ పోలీసులు సేకరించి వేలిముద్రలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరి యొక్క నేర చరిత్రను చెక్ చేసి ఇట్టి వ్యక్తుల యొక్క సమాచారాన్ని ఆటోమేటెడ్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టం లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. దీనివలన ఈ వ్యక్తులు భవిష్యత్తులో ఎటువంటి నేరాలకు పాల్పడిన వారి యొక్క వేలిముద్రల ద్వారా గుర్తించడం సులభం అవుతుందని వెల్లడించారు. పట్టణ ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని,ఎవరినైనా వ్యక్తులను పనిలోకి చేర్చుకునే ముందు వారిని పోలీస్ స్టేషన్ కు తీసుకువస్తే వారి యొక్క నేరచరిత్ర వివరాలను చెక్ చేసి మీకు క్లియరెన్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, ఇతర రాష్ట్ర కార్మికులు పాల్గొన్నారు.




## గూడూరు గ్రామంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు

**బీబీనగర్, మే 13 ప్రభాతవార్త:**



మండలంలోని గూడూరు గ్రామంలో ఇంకుడు గుంతల ఏర్పాటు నిర్మాణ పనులను సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్, ఉపసర్పంచ్ జాన సత్యనారాయణ ప్రారంభం చేశారు. గ్రామంలో మూడు ప్రధాన స్థలాలలో ఇంకుడు గుంతలో ఏర్పాటుకు సన్నాహాలు చేశారు. గ్రామంలోని ప్రధాన చెరువుకు మురికి నీరు చేరకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ బింగి అలివేలుమంగా శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలో మురికి కాలుల ద్వారా బ్యాక్టీరియా వృద్ధి చెందకుండా తగిన చర్యలు తీసుకునేందుకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మధిర గూడూరులో అండర్ రాణి వ్యవస్థకు సంబంధించిన చాలాచోట్ల మురికి నీరు నిలిచి ఉండడంతో ఇబ్బందులను గ్రహించి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రామిడి కుమార్ రెడ్డి, తోర్పునూరి అశ్విని బాలరాజు గౌడ్, బింగి సంజయ్ కుమార్, అంకర్ల శ్రీనివాస్, బింగి లావణ్య రమేష్, దొనకొండ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**బీబీనగర్, మే 13 ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఎన్నో కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యాలు కల్పిస్తున్నామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాసుల జ్యోతి సాయి గౌడ్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి నూతన వస్త్రాలను అందజేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కలను సహకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పొట్టోల్ల శ్యామ్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, కాసుల సత్యనారాయణ, కాసుల మహేష్ గౌడ్, కాసుల రఘునందన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయుకులు బద్దం వాసుదేవ రెడ్డి, ఉప్పలంచి శ్రీకాంత్, వార్డ్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి పథకాల లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు



**మిర్యాలగూడ, మే 13. ప్రభాతవార్త**

జిల్లా షెడ్యూల్ కులాల సహకార సంఘం సౌజన్యంతో 2025 2026 ఆర్థిక సంవత్సరానికి గాను అర్హులైన అభ్యర్థుల నుండి స్వీకరించిన అంతర్జాలదరఖాస్తు దారులకు ఎస్సీ కార్యాచరణ పథకం కింద బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎంపీడీవో ఎం.శేషగిరి శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యాచరణ పథకం కింద నిర్ణీత సమయంలో నిర్దేశించిన పథకాలకు ఓబి ఎంఎంఎస్ అంతర్జాలంలో సమర్పించిన 243 మంది దరఖాస్తులను మూడు కేటగిరీలుగా విభజించి అభ్యర్థుల సిబిల్ స్కోర్ విచారణ నిమిత్తం సంబంధిత సమూహ బ్యాంకు అధికారులకు సమర్పించినట్లు తెలిపారు. తగు సమాచార నిమిత్తం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కు నివేదిక సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మాతంగి రమేష్, క్లస్టర్ బ్యాంకు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది నారాయణదాసు మణికంఠ పాల్గొన్నారు

# ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి**



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక చర్యలు చేపడుతోందని కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. నాణ్యమైన బోధన, ఆధునిక మౌలిక వసతులు, డిజిటల్ లెర్నింగ్, పౌష్టికాహారం, సమగ్ర విద్యా సదుపాయాలతో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల సందర్భంగా నియోజకవర్గ స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్లు, సర్పంచులు, వార్డు సభ్యులకు విద్యాశాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభంఅనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసి విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద జిల్లాలోని పాఠశాలల్లో మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్స్, అదనపు తరగతి గదులు, మరమ్మత్తుల పనులు చేపడుతున్నామని చెప్పారు. కిచెన్ షెడ్లు, సోలార్ ఫెన్సింగ్ వంటి పనులు కూడా వేగంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేసి ఒకే ప్రాంగణంలో ప్రీప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్య అందించేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందన్నారు. అంతర్జాతీయ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను తీర్చిదిద్దుతూ పేద విద్యార్థులకు ఉత్తమ విద్య అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యం,భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలను 40 శాతం పెంచామని, జూన్ 2 నుంచి ప్రీప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఉదయం అల్పాహారం, పాలు, జావ అందించనున్నట్లు తెలిపారు. దీని వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతి ఫలితాలు మెరుగ్గా వచ్చాయని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని, విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేయనున్నట్లు వెల్లడించారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ కొనసాగుతోందని, విద్యార్థులతో కలిసి భోజనం రుచి చూసే విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు మాట్లాడుతూ విద్యా వారోత్సవాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెంచేందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్‌లను సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో శోభారాణి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# డీజీపీని కలిసి ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ మహిళా నేతలు



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

చర్చనీయాంశంగా మారిన బండి సాయి భగీరథ వ్యవహారంపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ మహిళా నాయకులు రాష్ట్ర డీజీపీ సి.వి ఆనంద్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, బీఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు డీజీపీ కార్యాలయానికి వెళ్లి కేసు పురోగతిపై ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన గొంగిడి సునిత మహేందర్ రెడ్డి కేసు నమోదై వారం రోజులు గడిచినా ఇప్పటివరకు నిందితులపై వేగంగా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఈ విషయాన్ని డీజీపీ దృష్టికి తీసుకెళ్లగా, రెండు గంటల్లోగా నిందితుడిని అప్పగించకపోతే ట్రేస్ చేసి అరెస్ట్ చేస్తామని డీజీపీ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇటీవల నిర్వహించిన హిందూ ఏక్తా యాత్రలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బహిరంగంగా మాట్లాడిన తీరు ప్రజల్లో ఉద్రిక్తతలు రేపేలా ఉందని డీజీపీకి వివరించినట్లు చెప్పారు. తన కుమారుడిపై మాట్లాడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ పార్టీ శ్రేణులను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని విమర్శించారు. ఈ కేసులో వాస్తవ పరిస్థితులపై సమగ్ర దర్యాప్తు జరపాలని, అవసరమైతే పోక్సో చట్టం కింద మరిన్ని కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాధితురాలు, ఆమె కుటుంబం పోలీస్ స్టేషన్‌కు వెళ్లినప్పుడు సరైన స్పందన లభించలేదని ఆరోపించారు. పేట్ బషీర్బాగ్ పోలీస్ యంత్రాంగం వ్యవహరించిన తీరుపై కూడా డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రజల పట్ల బాధ్యతతోనే బీఆర్ఎస్ ఈ అంశంపై మాట్లాడుతోందని, బాధితురాలికి న్యాయం జరగాలని కోరుతున్నామని సునిత పేర్కొన్నారు. బీజేపీ నాయకులు మాట్లాడలేకపోతున్నారని, కాంగ్రెస్ నేతలు కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఈ ఘటనపై స్పందించక పోవడాన్ని ఆమె ప్రశ్నించారు. గతంలో మహిళల అంశాలపై స్పందించిన వారు ఇప్పుడు మౌనం పాటించడం సరికాదన్నారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని, కేసులో పూర్తి స్థాయి దర్యాప్తు జరగాలని డీజీపీని కోరినట్లు బీఆర్ఎస్ మహిళా నేతలు తెలిపారు.

# మద్యపాన నిషేధం విధిస్తూ గ్రామపంచాయతీ తీర్మానం



**అడ్డగూడూరు, మే 13 (ప్రభాత వార్త):**

అడ్డగూడూరు మండలం లక్ష్మీదేవికాల్వ గ్రామంలో మద్యపాన నిషేధం విధిస్తూ గ్రామపంచాయతీ పాలకవర్గం బుధవారం ఏకగ్రీవ తీర్మానం చేసింది. గ్రామ సర్పంచ్ వల్లంభట్ల రమాదేవి అధ్యక్షతన పాలకమండలి సమావేశాన్ని నిర్వహించి గ్రామంలో మద్యపాన నిషేధం అమలు చేస్తూ తీర్మానించారు. ఈ నెల 20వ తేదీ నుంచి గ్రామంలో ఎవరైనా మద్యం విక్రయించినా, నిల్వ ఉంచినా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో శాంతి భద్రతలు, కుటుంబ సంక్షేమం కోసం గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.




# ఇంటర్ ప్రథమ సంవత్సరానికి దరఖాస్తు చేసుకోవాలి



**వేములపల్లి, మే 13 ప్రభాత వార్త**

తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాల లో,2026,27 విద్యా సంవత్సరానికి, ఇంటర్ ప్రథమ సంవత్సరంలోని, ఎంపిసీ, బై పిసీ, సీఈసీ గ్రూపులలో చెరెందుకు, మండలంలోని పరిసర విద్యార్థిని, విద్యార్థు లు ఈ నెల 13 నుంచి 25 వరకు tgms- telangana govt in. నందు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, ప్రిన్సిపాల్ దీనా సుజాత పత్రిక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు నేరుగా పాఠశాల పని దినాలలో సంప్ర దించాలని తెలిపారు.

# ఎన్ టీ ఏ ని రద్దు చేయాలి

**టీ ఆర్ ఎస్ వి**



**మిర్యాలగూడ, మే 13 ప్రభాతవార్త :** జాతీయ స్థాయి పోటీ పరీక్ష పేపర్ లీకేజి కి కారణమైన ఎన్ టీ ఏ ని తక్షణమే రద్దు చేయాలని టీ ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు ఎం డి షోయబ్ డిమాండ్ చేశారు. బుధవారం మిర్యాలగూడ పట్టణం లోని అమరవీరుల స్తూపం వద్ద బీ ఆర్ ఎస్ వి నాయకులతో కలిసి ప్ల కార్డులు ప్రదర్శించి నిరసన ప్రదర్శన చేసి మాట్లాడారు. బీజేపీ పాలిత రాష్ట్రాలు తరచూ పేపర్ లీకేజిలకి కేంద్ర బిందువుగా మారుతున్నట్లు ఆరోపణలు చేశారు. తాజాగా రాజస్థాన్ లో నీట్ ప్రశ్న పత్రం లీకు కావడం ఆ ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనం అన్నారు. పేపర్ లీకేజి లక్షలాది మంది విద్యార్థులను మానసికంగా కుంగుబాటుకు గురి చేసిందని, తక్షణమే లీకేజి బాద్యులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్, ఏసు, పరమేష్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు భక్తి భావం పెంపొందించు కోవాలి

**ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్**



**మిర్యాలగూడ, మే 13 ప్రభాతవార్త** ప్రజలు భక్తి భావం పెంపొందించు కోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి కోరారు. బుధవారం వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గోపయ్య స్వామి సమేత లక్ష్మి తిరుపతాంబ, అంకమ్మ తల్లి, శ్రీ నాగదేవత సహిత గణపతి స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. దేవుళ్ళ ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు, వార్డ్ మెంబర్స్, కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యతోనే అన్ని వర్గాల రంగాల అభివృద్ధి సాధ్యం

## మున్సిపల్ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ గౌడ్



**హుజూర్ నగర్ టౌన్, మే 13, ప్రభాతవార్త :** రాష్ట్రం గానీ దేశం గానీ విద్య అభివృద్ధి సాధించడం ద్వారానే అన్ని వర్గాల రంగాల అభివృద్ధి సాధించడం సాధ్యమ వుతుందని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం హుజూర్ నగర్ పట్ట ణంలో విద్యాశాఖ వారోత్సవాల కార్యక్రమం సందర్భంగా నిర్వ హించిన సర్పంచులు వార్డు సభ్యు లు కౌన్సిలర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభు త్వ పాఠశాలలో అందించే నాణ్య మైన విద్య, అన్నీ సౌకర్యాలను వినియోగించుకొని విద్యాభివృద్ధి లో తెలంగాణను మొదటి రాష్ట్రం గా ఉంచాలని కోరారు. విద్యాశాఖ మంత్రిగా కొనసాగుతున్న తెలంగా ణ సీఎం రేవంత్ రెడ్డి విద్యారంగా న్ని బలోపేతం చేసి అక్షరాస్యతను పెంచేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర విద్యాభివృద్ధిలో భాగంగా 100 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల లో సౌకర్యాలు కల్పించ డంలోనూ, విద్యార్థులను బడిలో చేర్పించడం లోనూ సర్పంచులు స్థానిక ప్రజా ప్రతినిధులు పూర్తిగా సహకరిస్తూ పట్టణాలను గ్రామాల ను ఆదర్శ విద్యా కేంద్రాలుగా తీర్చి దిద్దాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మానికి అధ్యక్షత వహించిన మండ ల విద్యాధికారి భూక్యా సైదా నా యక్ మాట్లాడుతూ రాబోయే ఒక నెల రోజులపాటు సాగనున్న బడి బాట కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ పాల్గొ ని బడిఈడు పిల్లలందరినీ సర్కారు బడుల్లో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నమోదు శాతం పెంచాలని కోరా రు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాధికా దేశ్ ముఖ్, సూర్యా పేట జిల్లా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గుండు రామాంజి గౌడ్, మండల విద్యాధికారులు ఛత్రు నాయక్, వెంకటాచారి, కాట య్య, బాలునాయక్, శ్రీనివాసరావు ఫాతిమా, రిసోర్స్ పర్సన్లు కెవి సత్య నారాయణ, గొట్టె శ్రీనివాస్, సర్పంచులు వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు

# పట్టణ అభివృద్ధికి నిరంతర కృషి

## మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్



**హుజూర్ నగర్ టౌన్, మే 13, ప్రభాతవార్త :** మున్సిపాలిటీ పరిధిలో అనేక అభివృద్ధి పనులు నిర్వహించి పట్టణ అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహ కారంతో కృషి చేస్తానని హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధి లో 5 వ వార్డులో హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కోసం సిసి రోడ్ ఇతర అభివృద్ధి పనుల కోసం మంజూరైన రూ 21 లక్షలతో తలపెట్టనున్న అభవృద్ధి పనులకు ఆయన స్థానిక కౌన్సిలర్ ఎరగాని సుష్మ మురళి తో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాస్కరుని రామారావు స్మశాన వాటిక అభి వృద్ధి కోసం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని గతంలో కోరగా వెంటనే నిధులు మంజూరు చేయడం జరి గిందని అన్నారు. పట్టణంలోని అన్ని వార్డులలో సిసి రోడ్లు డ్రైనే జీలు, వీధి దీపాల ఏర్పాటు మొద లైన అనేక అభివృద్ధి కార్యక్రమాల ను దశల వారీగా చేపట్టి మున్సి పాలిటీని జిల్లాలో ఆదర్శ మున్సి పాలిటీగా తీర్చిదిద్దేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పాలకవర్గ కౌన్సిలర్ల సహకారంతో కృషి చేస్తా నని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జు న్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగాని నాగన్న గౌడ్, కౌ న్సిలర్స్ వల్లెపు నాగరాజు, చెన్న గాని సైదులు, నందిగామ శ్రీనివాస్ పులిచింతల వెంకట్ రెడ్డి, నాయ కులు చిట్టిపోతుల రమేష్, కే.చంటి, బెల్లంకొండ శ్రీనివాస్, అనీఫ్, కాంట్రా క్టర్ వెంకన్న చింతకాయల రాము తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారామాంజనేయ ఆలయ ప్రతిష్ట మహోత్సవం

**నేరేడుచర్ల మే 13 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలం మండలం బక్కయ్యగూడెం గ్రామంలో శ్రీ సీతా రామాంజనేయ, లక్ష్మణ, కీర్తిధ్వజ, కనకదుర్గ, ముత్యాలమ్మ, శిఖర ప్రతిష్ట మహోత్సవాన్ని బుధవారం నాడు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతోటి సాంప్రదాయ సిద్ధంగానిర్వహించారు. వేద పండితులు ఇరువంటి వెంకటరమణ, ఇరువంటి సత్యనారాయణ శర్మ, జొన్న భట్ల కిషోర్ శర్మ, దివేదుల రవి శర్మ, జొన్న భట్ల వెంకటేష్ శర్మ, బాచి మంచి షణ్ముఖ శర్మ గ్రామ పురోహితుడు ఇటువంటి నరేందర్ ల ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన ప్రతిష్ట మహోత్సవాల్లో భాగంగా చివరి రోజుబుధవారం విగ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనము, గోపూజ, రక్షా హోమ ములు, గర్తన్యాసము, గర్త పూజలు, బీజాన్యాసము, నవరత్న దిన్యాసము, దాతున్యాసము, యంత్ర స్థాపనలు, జంబస్థాపనలు, కళాన్యాసము, కళా హోమము, ప్రధమ పూజ, ధ్వజస్తంభ ప్రతిష్ట, మహా పూర్ణాహుతి, సీతారామ కళ్యాణము లను వేదమంత్రాలతో నిర్వహించారు, అనంతరం మహా అన్న ప్రసాద వితరణ చేశారు ప్రముఖ వ్యాపార వేత్తలు కీతా భద్రయ్య, కీత సైదులు ,కీతావెంకన్నలు8 లక్షల రూపాయలతో ఆలయ ధ్వజ స్తంభానికి ఆలయం చుట్టూ రేకుల నిర్మాణానికి, మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అరి బండి సురేష్ బాబు విగ్రహాలకు ఒక లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు, ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరు కావడంతో ఆలయం పరిసర ప్రాంతం మొత్తం భక్తులతో నిండిపోయింది



# ఈనెల 21న నేరేడుచర్లలో ప్రజానాట్య మండలి జిల్లా మహాసభలు

**నేరేడుచర్ల మే 13 ప్రభాతవార్త**

ఈనెల 21న తెలంగాణ ప్రజానాట్యమండలి సూర్యాపేట జిల్లా నాలుగవ మహాసభలను నేరేడుచర్లలో నిర్వహిస్తున్నట్లు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలిపారు బుధవారం ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయంలో మాట్లాడుతూ జనజీవన చైతన్యానికి మార్గదర్శి ప్రజా కళలని ప్రజా కళలతోనే సామాజిక చైతన్యం వెల్లివిరుస్తుందని సమాజ మార్పుకు ప్రజా చైతన్యానికి కళ ఒక ఆయుధం లాంటిదని ప్రపంచంలో జరిగిన అనేక ఉద్యమాలకు ముఖ్యంగా భారతదేశంలో జరిగిన స్వాతంత్ర పోరాటంలోనూ ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ సాయుధ పోరాటంలోనూ ఇటీవల కాలంలో జరిగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన లోను కళలే వెన్ను దన్నుగా నిలిచాయని కవులు కళాకారులు రచయితల వల్లనే ప్రజా ఉద్యమాలువిజయవంతమయ్యాయని పేర్కొన్నారు, ఈ మహాసభకు జిల్లా నలుమూలల నుంచి ప్రజా కళాకారులు హాజరవుతారని తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురుమిద్దె శ్రీనివాస్ సూర్యాపేట జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగాహాజరవుతారని తెలిపారు ఆయున వెంట రైతు సంఘం మండల అధ్యక్షుడు కత్తి శ్రీనివాసరెడ్డి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ తదితరులు ఉన్నారు






# పదవి బాధ్యతలు చేపట్టిన నేరేడుచర్ల ఎస్ఐ సైదిరెడ్డి

**నేరేడుచర్ల మే 13 ప్రభాతవార్త**



నేరేడుచర్ల ఎస్ ఐ గా ఏ సైదిరెడ్డి బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు, గతంలో ఇక్కడ ఎస్ఐ గా పనిచేసిన రవీందర్ వి ఆర్ కు బదిలీ కాగా మిర్యాలగూడ వన్ టౌన్ ఎస్ ఐ గా పనిచేస్తున్న సైదిరెడ్డి నేరేడుచర్లకు బదిలీ కాగా నేడు పదవి బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నేరేడుచర్ల పట్టణము మండలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలను పరిరక్షిస్తానని అన్నారు

# నిరుపేదలు సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలి

**మేళ్ళచెర్వు మే 13 ప్రభాతవార్త:**

మండలములోని మేళ్ళచెరువు, వేపులమాధారం, రామాపురం గ్రామాలలో జరిగిన సి.పి.యం. సమావేశాలలో మండల కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ సర్వే నెం.874, 876, 1057 లలో భూమిలేని నిరుపేదలు వారి తాతల కాలము నుంచి సాగుచేసుకుంటున్న భూములకు రెవిన్యూ అధికారులు నిర్లక్ష్యము చేయకుండా యుద్ధప్రాతిపధికన వెంటనే అట్టి భూములకు సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఇంకా అనేక విషయాలపై సుధీర్ఘముగా చర్చించారు. ఈ సమావేశాలలో లింగయ్య, రామారావు, సీతయ్య, బత్తుల సైదులు, నరేశ్తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, నిరుపేదకుటుంబాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా ఏకాదశి అర్చనలు, అభిషేకములు

**మేళ్ళచెర్వు మే 13 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభూ శంభు లింగేశ్వర స్వామివారి ఆలయములో బుధవారం ఏకాదశి సంధర్భముగా మాహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు, బిల్వ అర్చనలు, హారతులు, అన్నప్రసాద వితరణ, విశేషఅర్చనలు, ఆరాధనలు వైభవంగా జరిగాయి. స్థానిక శ్రీగోదాభూనీళసమేత శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీనగరాకాలనీలో వేంచేసి యున్న శ్రీదేవీభూదేవీ సమేత శ్రీకళ్యాణవేంకటేశ్వరస్వామి ఆల యాలలో శ్రీవిష్ణుసహస్రనామ పారాయణములు, తులసీ అర్చనలు, సహస్ర నామ కుంకుమార్చనలు, మంగళహారతులు, దైవనామస్మరణ భజనలు, గుడి సేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో నాగేళ్ళ శంభిరెడ్డి, వెళ్ళి లచ్చయ్య, కొంకపాక రాధాకృష్ణ మూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్ శర్మ, సాయి మహేశ్శర్మ, రంగబట్టరాచార్యులు, ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమా చార్యులు, నళ్ళాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చిట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విద్యా వారోత్సవాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**మేళ్ళచెర్వు మే 13 ప్రభాతవార్త:**

మండలములో బుధవారం జరిగిన ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్స వాల కార్యక్రమాలలో మండల విద్యాధికారి షేక్ ఫాతిమాబేగం మాట్లాడుతూ మండలములో గల 24 ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, విద్యావారోత్స వాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. గ్రామాలలో గల విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు, శ్రద్ధచూపాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న అనేక సౌకర్యాలు, అనేక పథకాలను విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బడి మనదే బాధ్యత మనదే

*తుంగతుర్తి . మే 13. ప్రభాత వార్త*

ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం ప్రజాప్రతినిధులు తమ వంతు కృషి చేయాలని పి ఎస్ సి ఎస్ సి చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 11 నుండి 17 వరకు జరుగుతున్న విద్యా వారోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం నియోజకవర్గ సర్పంచ్ ల అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ



రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత నిస్తుందని అందులో భాగంగానే వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రత్యేకంగా అల్పాహారాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సర్పంచులు విధిగా పాఠశాలలను సందర్శించి అక్కడ మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తూ మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు రాత పుస్తకాలు పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్, 24 వస్తువులతో కూడిన కిట్లను అందజేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, జిల్లా సెక్టోరియల్ అధికారులు హరికృష్ణ ,సూర్యనారాయణ పలు మండల విద్యాధికారి బోయిని లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల ముఖంలో చిరునవ్వు చూడడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం

### ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

*సూర్యాపేట రూరల్, మే 13 (ప్రభాతవార్త ):*

పేదల ముఖంలో చిరునవ్వు చూడడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట మండలంలోని సోలిపేట గ్రామంలో మాజీ ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి తో కలిసి ఇందిరమ్మ లబ్ధిదారులు పల్లె జ్యోతి, శివలింగం ఇందిరమ్మ ఇంటిగృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని చెప్పి పదేళ్ల ఊరించిన గత ప్రభుత్వం ఒక్కరికైనా పక్కా ఇల్లు ఇవ్వలేదనిమండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఏడాదికి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల చొప్పున మంజూరుచేసి, ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతుందని, పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,గత పాలకులు డబల్ బెడ్ రూమ్ ల ఇల్లు అని చెప్పి పేదలకు ఒక ఇల్లు కూడా మంజూరు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు నిజమైన న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మంది పేదలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అంజద్ అలీ, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, రాపర్తి భవాని శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ బొడ్డు రజిత, మండల కాంగ్రెస్ నాయకులు చేరుకు వెంకన్న, గోగిరెడ్డి వెంకట్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చైతన్య, నాయకులు చందా గోపాల్, సూరం సత్యనారాయణ రెడ్డి, సూరం వెంకటరెడ్డి, బూషిపాక జ్యోతి, తవిటి సైదులు , పావురాల నగేష్,చెరుకు విష్ణు తదితరులు పాల్గొన్నారు .



## ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుంది

*తుంగతుర్తి. మే 13. ప్రభాతవార్త*

అర్హత ఉన్న ప్రతి కార్మికుడికి 200 పని దినాలు కల్పించి రోజుకు కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని ఏ ఐ పి కె ఎం ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పేర్ల.నాగయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని సంగెం లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందని ఆరోపించారు. ఉపాధి హామీ పని అమలుకు మూడు లక్షల కోట్ల బడ్జెట్ అవసరం కాగా, కేంద్ర ప్రభుత్వం కేవలం లక్ష కోట్లు మాత్రమే



కేటాయించిందని, ఈ లక్ష కోట్లు ఇప్పటివరకు ఉన్న చెల్లింపులకు మాత్రమే సరిపోతాయని, మరి మిగతా పనులను ఏ విధంగా కొనసాగిస్తారని ప్రభుత్వాన్ని నిలదీసినారు. సూర్యాపేట జిల్లాలో మొత్తం 1,66,707 జాబ్ కార్డు కలిగిన వారు ఉండగా, ప్రభుత్వం ఈ సంవత్సరం20,86,820 పని దినాలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నదని, కానీ ఇప్పటివరకు 3,66,438 పని దినాలు మాత్రమే కల్పించినదని అన్నారు. అంటే కేవలం 17.56 !! కూలీలకు మాత్రమే పని కల్పించారని, మిగతా వారికి పని కల్పించలేకపోయారని ఆవేదన చెందారు. ప్రభుత్వం ప్రతి కార్మికునికి 210 పని దినాలు కల్పించి, రోజుకు కనీసం 600 రూపాయల వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎండ బారిన పడకుండా కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు, టెంట్లు, ప్రథమ చికిత్స కిట్లు కాగితాలకే పరిమితమైనాయని ఏ గ్రామంలో కూడా ఇవి అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధి హామీ కూలీలకు అవసరమైన అన్ని రక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు ఇస్తామన్నా నెలకు ..1000 పెన్షన్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే రోజులలో తమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ కార్యాలయాల ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కాకులారాపు మధుసూదన్ రెడ్డి, జటంగి వెంకన్న, మారగాని రమేష్, వీరబోయిన లింగయ్య, వీరబోయిన విష్ణు, జట్టంగి భాను, ఉప్పుల నరేష్, శ్రీశైలం, చెడుపాక ముత్తమ్మ, పానుగంటి దానయ్య స్రవంతి , జట్టంగి సునీత, కొనతం రమాదేవి ఉప్పమ్మ, రాములమ్మ మరియు ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలోనే మెరుగైన వి గ్రామీణ విద్యార్థులను ప్రోత్సహించాలి

### స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

*భువనగిరి రూరల్ మే 13 ప్రభాతవార్త*

99 రోజుల ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం విద్యా వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తోందని నియోజకవర్గానికి ఒక పబ్లిక్ స్కూల్ మంజూరు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆధునిక సదుపాయాలు, మెరుగైన బోధనతో ప్రభుత్వ విద్యాసంస్థలను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తీర్ణత శాతం ఎక్కువగా నమోదవుతుండటం ప్రభుత్వ విద్యా ప్రమాణాలకు నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనే విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు, డీఈవో,భువనగిరి మున్సిపల్ ఛైర్పర్సన్, వైస్ ఛైర్పర్సన్, కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..




## గీతన్న కుటుంబానికి కానా సంస్థ 20 వేయిల ఆర్థిక సహాయం

*సూర్యాపేట రూరల్, మే 13 ప్రభాత వార్త:*

సూర్యపేట మండల పరిధిలోని కాసరబాద గ్రామ కల్లు గీత సొసైటీ సభ్యులు పోలగాని శ్రీనివాస్ గౌడ్ వృత్తిలో భాగంగా మే 3 తారీఖున తాటి చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు కింద పడి మరణించడం జరిగింది . ఈ విషయం పై కల్లుగీత కార్మిక సంఘం వారు , రేగులగడ్డ సత్యనారాయణ గారు , కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా(రీతివితి) వారికి



చెప్పడంతో ,వారు వెంటనే స్పందించి, కానా స్థానిక ప్రతినిధులు బాల్నే రామచంద్రుడు, నాతి గణేష్ ద్వారా పోల గాని శ్రీనివాస్ గౌడ్ భార్య వసంతకు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈరోజు కల్లు గీత కార్మిక సంఘం సూర్యాపేట మండల, జిల్లా కమిటీల ఆధ్వర్యంలో 20వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు సంఘం జిల్లాఅధ్యక్షులు ఏలుగూరి గోవిందు మాట్లాడుతూ తాడి చెట్టు పైనుండి పడిన బాధిత కుటుంబానికి కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (రీతివితి)వారు సహకారాన్ని అందించడం అభినందనీయం అని అన్నారు.అలాగే కల్లుగీత కార్మిక సంఘం అధ్యరాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం.వి రమణ బెల్లంకొండ వెంకటేశ్వర్లు గారికి,రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్ గౌడ్ జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబుగారికి ధన్యవాదాలు తెలుపుతూ,ఈ సహకారంతో బాధిత కుటుంబం ధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుణగంటి కృష్ణ, ఉయ్యాల నగేష్ స్థానికసొసైటీ అధ్యక్షులు రాచకొండ నాగరాజు, బొమ్మ కంటి లింగయ్య, కోల్లు వెంకట్ రాములు, బంటు వెంకన్న, తాటికంటి జానయ్య, కోల వెంకన్న, మాచర్ల వెంకన్న, పోల గాని చిన్న గురవయ్య, పోలగాని వేణు, దుండిగల సైదులు,సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం

*మోతె, మే 13 ప్రభాత వార్త..*

.మండలంలోని ఊర్లుగొండ గ్రామంలో బుధవారం జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మునగాల సీఐ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు చట్టాల అమలు, నేరాల పరిణామాలు, సత్ప్రవర్తన, జైలు శిక్షలపై అవగాహన కల్పించారు. ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలని, క్షణికావేశంతో నేరాలకు పాల్పడవద్దని సూచించారు.గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచామని తెలిపారు. రోడ్డు భద్రత, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, మహిళలను గౌరవించాలని కోరారు. నేరాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అజయ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# బ్రీత్ మోంటెన్ రీ ట్రీట్ సెంటర్ లో చిన్నారులకు వేసవి శిబిరం

సంస్థాన్ నారాయణపురం, మే 13 ప్రభాతవార్తా



చకొండ గుట్టల మధ్యనున్న బ్రీత్ మోంటెన్ రీ ట్రీట్ సెంటర్ అరబిందో ఆశ్రమంలో చిన్నారులకు వేసవి శిబిరం బుధవారం ప్రారంభించారు. సిద్ధ సమాధి యోగ రవీందర్ బాపూజీ ఆధ్వర్యంలో కిషోరా సిద్ధ సమాధి యోగ శిక్షణ నిచ్చేందుకు అర్థమండలం 21 రోజుల శిక్షణా శిబిరాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు. 10 నుంచి 16 సంవత్సరాల మధ్య వయసున్న పిల్లలకు ఈ శిబిరంలో సౌజన్య లక్ష్మీ మాతాజీ ఆధ్వర్యంలో పలు అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ప్రశాంతమైన ప్రకృతి మధ్యన శిబిరంలో పాల్గొన్న చిన్నారులను తెల్లవారుజామున 4:30కే నిద్రలేపి సూక్ష్మ వ్యాయామాలు ధ్యానం యోగ సాధనలో శిక్షణ ఇస్తున్నారు. సేంద్రీయ పద్ధతిలో పండించిన పదార్థాలతో అల్పాహారం భోజనం అందిస్తున్నారు. తాము తిన్న పళ్లెలను తామే శుభ్రం చేసేలా అందరితో నేలపై సహపంక్తి భోజనం చేసేలా శిక్షణ ఇస్తున్నారు. చుట్టూ ఉన్న గుట్టలపై ట్రెక్కింగ్ చేయిస్తున్నారు. స్వచ్ఛమైన ప్రాణ వాయువును పీలుస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ అడవిలో కాలిబాటన నడిపిస్తున్నారు. సెల్ ఫోను, టీవీ తెరలకు అలవాటు పడకుండా కథలు చెబుతున్నారు పాటలు పాడిస్తున్నారు ఆటలు ఆడిస్తున్నారు సనాతన ధర్మం గురించి వివరిస్తున్నారు భగవద్గీత శ్లోకాలను కంఠస్థం చేయిస్తున్నారు. 21 రోజుల శిక్షణలో పిల్లలను అంతర్గతంగా శుద్ధి చేసే కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు శిబిరం నిర్వాహకుడు రవీందర్ బాపూజీ తెలిపారు. బ్రీత్ అరబిందో ఆశ్రమం వ్యవస్థాపకుడు అరవింద్ రెడ్డి, మేనేజర్ సలాం ఆజాదులు సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం

చౌటుప్పల్, మే 13 ప్రభాతవా





చౌటుప్పల పట్టణం లోని విశ్వకర్మ కాలనీ లోని శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రతిష్ఠ మహోత్సవానికి ఈశ్వరీ మాత పీఠాధిపతి శ్రీ వీర శివ కుమార స్వాములు విచ్చేసి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని జరిపించారు. మునుగోడు శాసన సభ్యులు కోమటి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరు కాగా పూర్ణ కుంభం తో ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విదంగా మహిళ కమిషన్ సభ్యులు కసోజు శంకరమ్మ, మున్సిపల్ ఛైర్ పర్సన్ మోదుగుల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోన్న విజయ్ కుమార్, స్థానిక కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్, పలువురు కౌన్సిలర్లు, ఏసీపీ హైదరాబాద్ కె ఎం. కిరణ్ కుమార్ చారిలు ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరయ్యారు. అతిథులకు మనుమయ సంఘం అధ్యక్షులు పంతంగి మదనాచారి, స్వర్ణకార సంఘం అధ్యక్షులు కందుకూరి కిషోర్ కుమార్ దేవాలయ కమిటీ అధ్యక్షులు పోలోజు శ్రీనివాసాచారి, పంతంగి నగేష్, ముటుకులోజు శ్రవణ్, చిట్టిబాబు, దేవరకొండ నరసింహాచారి, దాసోజు సంపూర్ణచారి, ముమ్మడి శ్రీనివాసాచారి, సంతోష్ కుమార్, పోలోజు నాగేష్, పాండు చారి, శానగొండ రాజు, గోవర్ధన్ చారి, పెరికేటి నగేష్, ఎర్రోజు యాదగిరి చారి తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రవేత్తల సూచనలు రైతులు పాటించాలి

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్

చౌటుప్పల్, మే 13 ప్రభాతవా



వ్యవసాయ శాఖలో రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించి అధిక లాభాలు పొందాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డిలు రైతులకు సూచించారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్న అంశంపై స్థానిక రైతు వేదికలో బుధవారం మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అధ్యక్షతన జరిగిన సదస్సులో వారు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ప్రభావతి వ్యవసాయ సాగుపై రైతులకు పలు సూచనలు సలహాలు, యాజమాన్య పద్ధతి తదితర అంశాలపై వివరించారు. వాన కాలంలో సాగు చేసే ప్రధాన పంటల్లో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను, సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. వారిలో సన్నరకం ధాన్యమైన బిపిటి 5204, ఆర్ఎన్ఆర్ 15048, కేఎన్ఎమ్ 1638, డబ్ల్యూ జి ఎల్ 44( సిద్ది), హెచ్ఎంటి సోనా, జైశ్రీరామ్ వంటి రకాలను చావు సాగు చేసి అధిక దిగుబడులతో పాటు ప్రభుత్వం ఇచ్చే కింటాకు రూ.500ల బోనస్ పొందవచ్చు అన్నారు. అదేవిధంగా ఎం పి యు 1010, కేఎన్ఎమ్ 118 వంటి దొడ్డి రకాల సాగుచేసి గ్రేడ్ ఏ కింద మద్దతు ధర పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, కౌన్సిలర్లు కోసనం రాకేష్ రెడ్డి , పొట్లపల్లి లక్ష్మి, రెడ్డి బాయ్ సర్పంచ్ నందగిరి వెంకటేష్, వ్యవసాయ విస్తరణాధికారులు, పలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

సంస్థాన్ నారాయణపురం, మే 13 ప్రభాతవా



సంస్థాన్ నారాయణపురం మండలంలోని సర్వేల్ రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు శ్రీధర్, శ్రీదేవిలు పాల్గొని వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రూపొందించిన వరి రకాలు, వరి, పత్తి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, యూరియా వాడకం, విరివిగా రసాయనాలు వాడడం వల్ల కలిగే నష్టాలు, పంట మార్పిడి, నీటి ఆదా, మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి రకాల వాడకం, సేంద్రియ వ్యవస్థాయపై అవగాహన కల్పించారు. పత్తిలో చీడ పీడ నివారణకు తీసుకోవాల్సిన సస్య రక్షణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గుజ్జ సింగిల్ విండో చైర్మన్ యాదిరెడ్డి, మల్లారెడ్డి గూడెం గ్రామ ఉప సర్పంచ్ ఎట్టయ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.




# చేనేత కళాకారులకు మెగా ఆరోగ్య ఉచిత వైద్య శిబిరం



సంస్థాన్ నారాయణపురం, మే 13 ప్రభాతవా

చేనేత కార్మికులు ఉచితంగా వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి మనోహర్ సూచించారు. మండలంలోని పుట్టపక గ్రామంలో కలెక్టర్, జౌళి శాఖ, వైద్య అధికారుల ఆదేశాల మేరకు చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కళాకారులకు ఆరోగ్య పరిరక్షణ కోసం చేనేత కళాకారులకు బుధవారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా డిఎం హెచ్ఓ మనోహర్, గ్రామ సర్పంచ్ గజం అనిత సత్యనారాయణ వైద్య అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్, కంటి వైద్యనిపుణులు, ఆర్థోపెడిక్ వైద్యనిపుణులు బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. చేనేత కార్మికులకు కంటి సమస్యలు ఆరోగ్య సమస్యలు పై కార్మికులకు ప్రభుత్వం కార్మికుల వద్దకే మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో డా.సుమన్ కళ్యాణ్, డా. రవీనా, డా.జోష్ణ సూపర్వైజర్స్, ఏఎన్ఎం లు డివో రాజేశ్వర్ రెడ్డి, సిడి రమాకాంత్, మల్లికార్జున్ సోనీ, రాజేశ్వరి, ఆశాలు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్కు వినతి



చౌటుప్పల్, మే 13 ప్రభాతవా

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల పండించిన ధాన్యమును విక్రయించుకోవడంలో ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం మూలంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణం కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలను పరిష్కరించాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ని మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా రైతు సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తాలు, తూకం పేరుతో రైతుల నుండి ధాన్యం దోపిడీ జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం దోపిడి ని అరికట్టాలని, రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తూకం చేసిన బస్తాలను వెను వెంటనే మిల్లులకు పంపించాలని, కాంటాలను వేగవంతం చేయాలని, సరిపడా హమాలీ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నిరంజన్ గౌడ్, పట్టణ అధ్యక్షులు బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, తాడూరి పరమేష్, బండ్ల శ్రీకాంత్,మహేష్, గుమ్మాడపు నరసింహారావు, నర్రినరసింహ పాల్గొన్నారు.

## వేసవి త్రాగునీటి అవసరాల కోసం రూ 1.50 కోట్లతో ప్రతిపాదనలు

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హుజూర్ నగర్ టౌన్, మే 13, ప్రభాతవార్త : హుజూర్ నగర్ నియోజకవర్గం లో త్రాగు మంచినీటి సౌకర్యాల కల్పన కోసం మొత్తం 55 గ్రామాలకు రూ 1.50 కోట్ల ఎస్ డీ ఎఫ్ నిధుల ప్రతిపా ద నలు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు పంపి నట్లు రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నల మాద ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధ వారం తెలిపారు. ఈ 1.50 కోట్ల నిధులతో నియోజకవర్గం లోని గ్రామాల్లో అవసరమైన చోట్ల పంపు సెట్లు, బోర్ వెల్స్, పైప్ లైన్ల ఏర్పాటు, పాత ఓ హెచ్ ఎస్ ఆర్ ల రిపేర్ల వంటి పనులు చేపట్టాను న్నారని ఆయన తెలియజేశారు. ఈ నిధులతో నియోజకవర్గం లోని చింతల పాలెం మండలంలో 6 గ్రా మాలకు రూ 16 లక్షలు, హుజూర్ నగర్ మండలం లో 4 గ్రామాలకు రూ 12.50 లక్షలు, నేరేడుచర్ల మండలం లో 6 గ్రామాలకు రూ 13.50 లక్షలు, మఠంపల్లి మండ లంలో 8 గ్రామాలకు రూ 28.50 లక్షలు, గరిడేపల్లి మండలం లో 15 గ్రామాలకు గాను రూ 38.50 లక్ష లు, పాలక వీడు మండలం లో 6 గ్రామాల కోసం రూ 14 లక్షలు, మేళ్ల చెర్వు మండలం లో 10 గ్రామాలకు రూ 27 లక్షలు కేటాయించే విధంగా ఈ ప్రతిపాదనలు పంపినట్లు ఆయ న పేర్కొన్నారు.

## హుజూర్ నగర్ ఎస్సైగా నరేష్ బాధ్యతలు

హుజూర్ నగర్ క్రైమ్, మే13, ప్రభాతవార్త: హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా చలికంటి నరేష్ బుధవారం భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. గరిడేపల్లి నుండి బదిలీపై వచ్చిన ఆయన ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, బాధితులు నేరుగా న్యాయం కోసం స్టేషన్ కు వచ్చి తమ సమస్యలు పై ఫిర్యాదు చేయవచ్చని, శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐ కి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ మండలంలో లా అండ్ఆర్డర్ మెయింటెన్ కావడానికి సహకరించాలని సూచించారు.



## గరిడేపల్లి ఎస్సైగా శ్రీకాంత్ గౌడ్



గరిడేపల్లి, మే 13, ప్రభాతవార్త : గరిడేపల్లి ఎస్ఐగా బత్తిని శ్రీకాంత్ గౌడ్ బుధవారం బాధ్యతలు స్వీక రించారు. జిల్లాలోని ఆత్మకూరు ఎస్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేస్తున్న శ్రీకాంత్ గౌడ్ బదిలీపై గరిడేపల్లి పోలీస్ స్టేషన్ కి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ చలి కంటి నరేష్ హుజూర్నగర్ కు బదిలీపై వెళ్లారు.

## మోడల్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

### ప్రిన్సిపల్ ప్రసన్న కుమార్



గరిడేపల్లి, మే 13, ప్రభాతవార్త : గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలోని మోడల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె ప్రసన్నకుమారి కోరారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు 13వ తేదీ నుంచి దరఖాస్తులు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈనెల 25 వరకు ఆన్లైన్లో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలోని మొత్తం నాలుగు గ్రూపులలో 120 సీట్లు ఉన్నాయని వాటిలో ఎంపీసీలో 40 సీట్లు, బైపీసీలో 40 సీట్లు, సి ఈ సి లో 40 సీట్లు, ఏసీఈ లో 40 సీట్లు ఉన్నట్లు తెలిపారు. పదవ తరగతి పాసైన విద్యార్థులు అందరూ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, విద్యార్థినిలకు హాస్టల్ వసతి ఉన్నట్లు ఆమె తెలిపారు. ఆన్లైన్లో గల వెబ్సైటుకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి



చింతలపాలెం (ప్రభాత వార్త) మే 13: మండలంలోని ప్రతి ఒక్కరూ శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని ఎస్సై పి. పరమేష్ అన్నారు. బుధవారం చింతలపాలెం ఎస్సైగా ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలకు లోబడి నడుచుకోవాలని, ఎవరైనా చట్టాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు, గంజాయి, జూదం, వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్నటువంటి ఎస్సై పరమేష్ ను పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చింతలపాలెం మండలం మొట్ట మొదటిగా ఏర్పడినప్పుడు తానే మొదటి ఎస్సైగా ఈ మండల ప్రజలకు సేవలు అందించానని గుర్తు చేసుకున్నారు. మరల సుమారు 6 సంవత్స రాల తర్వాత తిరిగి చింతలపాలెం మండలంలో ఎస్సైగా బాధ్యతలు స్వీక రించడం నిజంగా చాలా సంతోషకరమైన విషయమని, పాత పరిచయాలు, స్థానిక పరిస్థితులపై అవగాహన ఉండటం వల్ల ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి, శాంతిభద్రతలను కాపాడటానికి ఇది ఎంతో సహాయపడుతుందని తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ సందీప్ రెడ్డి సూర్యాపేట వీఆర్ కు బదిలీ అయ్యారు.

## ఘనంగా స్వామివారికి సహస్రనామ ఫల పుష్పార్చన

హుజూర్ నగర్ రూరల్ ,మే 13, ప్రభాతవార్త: మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆది వరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో బహుళ ఏకాదశి సందర్భంగా బుధవారం స్వామివారికి సహస్రనామ ఫల పుష్పార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాన్ని, స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని హుజూర్ నగర్ పట్టణానికి చెందిన వెంకటేశ్వర్లు, రమాదేవి దంపతులు (మీనాక్షి హోటల్) చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ చైర్మన్ యరగాని బిక్షం గౌడ్, ధర్మకర్తలు యరగాని



సతీష్,ప్రార్థన బోయిన గంగయ్య, గూడెపు నాగలింగం, అద్దంకి సంధ్య , పిట్టల గురవయ్య ,కస్తల శంకర్ ,ఆలయ అర్చకులు హరీష్ కుమారాచార్యులు,వెంకటేశ్వర్లు,గురవయ్య,నరేష్, సత్యనారాయణ, లక్ష్మి, సముద్ర,ప్రసన్న,మహేమ్మ, కావ్య,ఆలయ సిబ్బంది యరగాని కిరణ్ గౌడ్, రమేష్, ఉపేందర్ ,మంచాల లక్ష్మయ్య,సరస్వతి, భక్తులు పాల్గొన్నారు.

## మేళ్ళచెరువు యస్.ఐ.గా భాద్యతలను చేపట్టిన నవీన్ కుమార్

మేళ్ళచెర్వు మే 13 ప్రభాతవార్త: స్థానిక పోలీస్టేషన్లో బుధవారం అనంతగిరి నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చిన యస్.ఐ. నవీన్నుమార్ భాద్యతలను చేపట్టారు. ఇక్కడ యస్.ఐ.గా పనిచేస్తున్న పరమేశ్ చింతలపాలెంకు బదిలీ అయ్యారు.

## తహశీల్దార్ కార్యాలయం ముందు సి.పి.యమ్. ధర్నా

మేళ్ళచెర్వు మే13 ప్రభాతవార్త:



స్థానిక తహశీల్దార్ కార్యాలయ ప్రధాన ఆవరణముందు బుధవారం మండల సి.పి.యం. శాఖ ఆధ్వర్యములో ధర్నా, నిరసనల కార్యక్రమం, సభ నిర్వహించారు. ఈ సందర్భముగా మండల సి.పి.యం. కార్యదర్శి పట్టేపు నైదులు మాట్లాడుతూ 874, 876, 1057 సర్వేనెంబర్లలో తాతలకాలము నుంచి సాగుచేసుకొంటున్న నిరుపేద కుటుంబాలకు వెంటనే భూమి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. తహశీల్దార్ కార్యాలయములో రెవిన్యూ ఇన్స్పెక్టర్ సుశీలకు వినతిపత్రాన్ని అందచేసారు. ఈ కార్యక్రమాలలో బత్తుల సైదులు, గుండు సైదులు, శంకర్, అంజయ్య, నాగేశ్వరరావు, నరేశ్, శ్రీను, చెన్నయ్య, సైదమ్మ, సీతయ్య, రాములు, వెంకటేశ్వర్లుతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, భూమి సాగు చేసుకుంటున్న నిరుపేద కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం

హుజూర్ నగర్ టౌన్, మే 13, ప్రభాతవార్త : హుజూర్ నగర్ మున్సిపాలిటీ మెప్మా విభాగం ఆధ్వర్యంలో ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం బుధ వారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా పట్టణ పరిధిలో నిరక్షరాస్యు లను గుర్తించడం, నమోదు ప్రక్రియ, బోధన పద్ధతులు, కమ్యూనిటీ స్థాయిలో చేపట్టా ల్సి న చర్యలపై జిల్లా కో ఆర్డి నేటర్ రమేష్ నాయక్ అవగా హన కల్పించారు. ఈ కార్యక్ర మంలో ఏ ఎల్ ఎఫ్, ఓబిఎస్, ఆర్పీలు పాల్గొన్నారు

## బండి భగీరథ చిత్రపటాలు దహనం చేసి నిరసన వ్యక్తం చేసిన బిఆర్ఎస్

పాలకీడు మే,13, ప్రభాతవార్త



కేంద్ర సహాయక మంత్రి కొడుకు మైనర్ అమ్మాయిని అత్యాచారం చేసి పారిపోవడమనేది చాలా సిగ్గుచేటు అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్ అన్నారు ఈరోజు పాలకీడు మండల కేంద్రంలో కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ కుమారుడైన బండి భగీరథ చిత్రపటాలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు బండి భగీరథ ఒక మైనర్ అమ్మాయికి మద్యం తాగించి మూడుసార్లు అత్యాచారం చేసి ఆ అమ్మాయిని చిత్రహింసలకు గురి చేయడం చాలా సిగ్గు తప్పిన పని అని అన్నారు. ఈ దేశంలో బిజెపి పార్టీ నాయకులు చెప్పేదేమో సారంగా నీతులు దూరేదేమో సాని కొంపలు అనే సామెతను గుర్తు చేస్తున్నారు. ఈ బీజేపీ నాయకులని ఎద్దేవా చేశారు కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ కుమారుడే అత్యాచారాలకు పాల్పడుతుంటే సామాన్యులు వాళ్ళ బాధను ఇక ఎవరికి చెప్పుకుంటారు అని వాపోయారు సొంత కొడుకుని అదుపులో పెట్టకొని బండి సంజయ్ ఈ దేశ ప్రజల స్థితిగతులు నీకు ఎం అర్థమవుతాయని అన్నారు. కేంద్రమంత్రి కొడుకే ఐదు రోజుల నుండి కనబడటం లేదు అంటే సామాన్యుల పిల్లలు కనపడకుండా పోతే ఎన్ని నెలలకు ఎన్ని సంవత్సరాలకు దొరుకుతారనేది ఒక్కసారి ఈ రాష్ట్ర ప్రజలు ఆలోచించాలి అని అన్నారు. రెండు జాతీయ పార్టీలు కలిసి పనిచేయడం కేవలం మా తెలంగాణ రాష్ట్రం లోనే నిరూపితమవుతుందని ఈ బండి సంజయ్ కొడుకు బండి భగీరధని అరెస్ట్ చేయకపోవడానికి కారణాలే ఈ రెండు జాతీయ పార్టీల కలయికని అన్నారు. ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బండి సంజయ్ కొడుకు అయినా బండి భగీరథుని ఎక్కడ ఉన్నా సరే వెంటనే అరెస్టు చేసి జైలుకు తోలాలని లేని పక్షంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ మంద నాగయ్య . వెంక రెడ్డి. మరియదాసు. వెంకన్న.నాగేష్ క్రాంతి .వీరబాబు. సిద్దు. రవి వెంకటి అశోక్,సిద్దిక్. తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల పైసలేవీ..?

**ఐదు నెలలైనా నిధుల జాడే లేదు..**

**అయోమయంలో పంచాయతీ కార్యదర్శులు**

**మూడు విడతల్లో నిర్వహించిన స్థానిక సంస్థలఎన్నికలు**

**డబ్బులు ఇవ్వకపోయినా ఇచ్చినట్లే ఆక్విటెన్స్‌ల,బిల్లుల రికార్డు?**

**భారీ ఎత్తున ఎన్నికల నిధులు స్వాహా.?**

**విచారణజరిపిస్తేబయటపడనున్న అక్రమాలబాగోతం**

**జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఉత్తర్వుల అమలుకు బ్రేకులు వేస్తున్న కొంతమంది ఎంపీఓలు**

**అప్పులు తెచ్చి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పూర్తి చేసిన పంచాయతీ కార్యదర్శులు**

*యాదాద్రి భువనగిరి, బ్యూరో ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ఖర్చు చేసిన నిధులు ఇప్పటికీ పూర్తిస్థాయిలో విడుదల కాకపోవడంతో జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఎన్నికలు ముగిసి ఐదు నెలలు గడిచినా పెండింగ్ బిల్లులు క్లియర్ కాకపోవడంతో అప్పులు తెచ్చి ఎన్నికల బాధ్యతలు నిర్వహించిన కార్యదర్శులు ఇప్పుడు అప్పుదారుల ఒత్తిళ్లు, అధికారుల నిరక్ష య ధోరణి, ఆడిట్ భయాలతో తీవ్ర మానసిక వేదన అనుభవిస్తున్న పరిస్థితి నెలకొంది.జిల్లాలో మూడు విడతల్లో డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో 427 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అత్యవసర పరిస్థితుల్లో ముందుగా ఖర్చులు చేయాలని మౌఖిక ఆదేశాలు రావడంతో గ్రామపంచాయతీ కార్యదర్శులే వ్యక్తిగతంగా అప్పులు తెచ్చి పోలింగ్ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సమాచారం. ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా సుమారు రూ.4.23 కోట్ల వరకు ఖర్చులు జరిగినట్లు అధికార వర్గాల అంచనా.పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, పారిశుద్ధం, టెంట్లు, కుర్చీలు, టేబుళ్లు, మైకులు, స్టేషనరీ, బ్యారికేడ్లు, వాహనాలు, రాత్రి భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ సిబ్బందికి బస, భోజనాలు, అల్పాహారం వంటి అన్ని ఏర్పాట్లను గ్రామపంచాయతీల ద్వారానే నిర్వహించారు. ఒక్కో గ్రామపంచాయతీకి రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు ఖర్చు అయినట్లు తెలుస్తోంది. కొందరు కార్యదర్శులు స్థానిక వ్యాపారుల వద్ద బాకీలు పెట్టగా, మరికొందరు వ్యక్తిగతంగా వడ్డీకి అప్పులు తెచ్చి ఎన్నికల నిర్వహణ పూర్తి చేసినట్లు సమాచారం.ఇప్పటికీ వీడియో గ్రాఫర్లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, వాహనదారులు, సరఫరాదారులకు పూర్తి చెల్లింపులు జరగలేదని తెలుస్తోంది. దీంతో ఎన్నికల సమయంలో సరఫరాలు చేసిన వ్యాపారులు ఇప్పుడు కార్యదర్శుల ఇళ్ల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి ఏర్పడింది. కొంతమంది ఎంపీడీవోలు కార్యదర్శులకు కేవలం రూ.1600 మాత్రమే చెల్లించి చేతులు దులుపుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఎన్నికల అనంతరం కొద్ది రోజుల్లోనే నిధులు విడుదల అవుతాయని అధికారులు హామీలు ఇచ్చినా నెలలు గడుస్తున్నా పరిస్థితిలో మార్పు కనిపించకపోవడంతో కార్యదర్శుల్లో అసహనం పెరుగుతోంది. కొన్ని మండలాల్లో డబ్బులు అందకపోయినా అందినట్లుగా ఆక్విటెన్స్‌లు, బిల్లుల రికార్డులు నమోదు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భవిష్యత్తులో ఆడిట్ అభ్యంతరాలు వస్తాయనే భయంతో పలువురు కార్యదర్శులు సంతకాలకు వెనుకాడుతున్నట్లు సమాచారం.ఇది ఇలా ఉండగా ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వహించిన సిబ్బందికి ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు రూ.1500 చొప్పున, పంచాయతీ కార్యదర్శులకు రెమ్యునరేషన్ కింద రూ.5 వేల చొప్పున గ్రామపంచాయతీ నిధుల నుంచి వినియోగించుకోవచ్చని అప్పటి ఎన్నికల నిర్వహణ అధికారి గత ఏడాది డిసెంబర్ 27న లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. అయితే ఆ ఉత్తర్వులను కొంతమంది మండల పంచాయతీ అధికారులు అమలు చేయకుండా తుంగలో తొక్కుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఉత్తర్వుల మేరకు గ్రామపంచాయతీ నిధుల నుంచి ఎన్నికల ఖర్చులను విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ కొంతమంది ఎంపీఓలు కావాలనే కొర్రీలు పెడుతున్నారని, ఉన్నతాధికారుల వద్ద గోడు వెల్లబోసుకున్నా పట్టించుకునే పరిస్థితి లేదని పేరు వెల్లడించడానికి ఇష్టపడని పలువురు పంచాయతీ కార్యదర్శులు వాపోయారు.మరోవైపు ఎన్నికల నిధుల వినియోగంపై కూడా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాకు విడుదలైన మొత్తం నిధులు ఎంత..? అందులో గ్రామపంచాయతీలకు నిజంగా ఎంత చేరింది..? మధ్యలో ఏ స్థాయిలో నిలిచిపోయాయి..? కొన్ని గ్రామాలకు మాత్రమే చెల్లింపులు జరిగి మరికొన్నింటిని ఎందుకు పెండింగ్‌లో ఉంచారు..? అనే ప్రశ్నలు ఇప్పుడు అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. పూర్తి స్థాయి విచారణ జరిగితే అసలు పరిస్థితి వెలుగులోకి వచ్చే అవకాశముందని పంచాయతీ వర్గాలు భావిస్తున్నాయి.ఇక మరో పది రోజుల్లో పంచాయతీ కార్యదర్శుల బదిలీలు జరిగే అవకాశముండటంతో ఆందోళన మరింత పెరిగింది. "ఇప్పుడు బదిలీలు అయితే పెట్టిన డబ్బులు ఎలా వస్తాయి..? చేసిన అప్పులు ఎలా తీర్చాలి..?" అంటూ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు జీతం డబ్బులు ఖర్చు చేయగా, మరికొందరు వడ్డీకి అప్పులు తెచ్చి ఎన్నికల నిర్వహణ పూర్తి చేసినట్లు చెబుతున్నారు.ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు రాత్రింబవళ్లు పనిచేసిన గ్రామస్థాయి సిబ్బందికే న్యాయం జరగకపోతే భవిష్యత్తులో ఎన్నికల విధుల్లో ఆసక్తి తగ్గే ప్రమాదం ఉందని ఉద్యోగ సంఘాలు హెచ్చరిస్తున్నాయి. పెండింగ్‌లో ఉన్న ఎన్నికల నిధులను వెంటనే విడుదల చేసి, విడుదలైన నిధులపై పూర్తి పారదర్శకతతో వివరాలు వెల్లడించాలని, అవసరమైతే ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**రూ.4.23 కోట్ల నిధులపై అనుమానాలు...**

ఎన్నికల నిర్వహణకుగాను జిల్లాలోని 3,704 పోలింగ్ కేంద్రాలకు ఒక్కో కేంద్రానికి రూ.8 వేల నుంచి రూ.9,500 చొప్పున సుమారు రూ.95,74,194 చొప్పున నిధులు కేటాయించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా జిల్లా ఎన్నికల శాఖ ద్వారా మొత్తం రూ.4.23 కోట్ల బడ్జెట్ మంజూరు చేసినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.వలిగొండ మండలానికి అత్యధికంగా రూ.8,29,630 కేటాయించగా, బొమ్మలరామారం మండలానికి రూ.7,84,770, భువనగిరికి రూ.7,81,164, రాజాపేట, తుర్కపల్లి మండలాలకు చెరో రూ.7,62,348 చొప్పున నిధులు విడుదల చేశారు. బీబీనగర్‌కు రూ.7,62,348, చౌటుప్పల్‌కు రూ.5,82,972, రామన్నపేటకు రూ.5,36,622, యాదగిరిగుట్టకు రూ.5,15,706, ఆత్మకూర్(ఎం)కు రూ.5,13,566, బి.పోచంపల్లికి రూ.4,70,862, గుండాలకు రూ.4,48,440, మోటకొండూరుకు రూ.4,48,640, అడ్డగూడూరుకు రూ.3,81,174, ఆలేరు మండలానికి రూ.3,58,752, నారాయణపూర్‌కు రూ.2,34,586, మోత్కూర్‌కు రూ.2,24,220 బడ్జెట్ విడుదల చేసినట్లు తెలుస్తోంది.జిల్లా వ్యాప్తంగా ఎన్నికల సామగ్రి కోసం రూ.31,70,475, హైర్ వెహికల్స్‌కు రూ.31,26,494, ఎలక్టోరల్ ప్రింటింగ్‌కు రూ.9,18,050, ఓటర్ లిస్ట్ ప్రింటింగ్‌కు రూ.8,79,620, ఓటర్ స్లిప్‌ల ముద్రణకు రూ.5,32,469, బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్‌కు రూ.9,47,086 కేటాయింపులు చేసినట్లు అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. అయితే ఈ నిధులు గ్రామస్థాయికి పూర్తిస్థాయిలో చేరకపోవడంపై ఇప్పుడు తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## చేనేత కార్మికుల ఆరోగ్యానికి యాదాద్రిలో ప్రత్యేక శ్రద్ధ

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*

జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక వైద్య శిబిరాలు విజయవంతం2,584 మంది చేనేత కార్మికులకు ఉచిత వైద్య సేవలుయాదాద్రి భువనగిరి జిల్లాలో చేనేత కార్మికుల ఆరోగ్య భద్రతకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన , ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిచొరవతో నిర్వహించిన ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు జిల్లాలో విజయవంతంగా పూర్తయ్యాయి. చేనేత కార్మికులు వృత్తిరీత్యా ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, హ్యాండ్లూమ్ , టెక్స్ టైల్స్ శాఖల సమన్వయంతో ఈ శిబిరాలను నిర్వహించారు.జిల్లాలోని 10,323 మంది చేనేత కార్మికులను లక్ష్యంగా చేసుకొని ఏప్రిల్ 16 నుంచి మే 13 వరకు వివిధ మండలాల్లో ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించగా, మొత్తం 2,584 మంది చేనేత కార్మికులకు ఉచిత వైద్య సేవలు అందించారు. వీరిలో 1,288 మంది పురుషులు, 1,296 మంది మహిళలు ఉన్నారు. ఆలేరు పట్టణంలోని గౌడ సంఘ భవనంలో ప్రారంభమైన ఈ కార్యక్రమం సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామం వరకు దాదాపు 20 రోజుల పాటు కొనసాగింది.చేనేత కార్మికుల్లో ఎక్కువగా కనిపించే కీళ్ల నొప్పులు, వెన్నునొప్పులు, రక్తపోటు, మధుమేహం, కంటి సమస్యలు వంటి వ్యాధులకు చికిత్స అందించేందుకు జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, ఆప్తమాలజీ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ప్రతి శిబిరంలో ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీతో పాటు అవసరమైన వారికి ప్రభుత్వ జనరల్ హాస్పిటళ్లకు రిఫర్ చేశారు.జనరల్ మెడిసిన్ విభాగంలో 1,007 మందికి వైద్య సేవలు అందించగా, 79 మందిని మెరుగైన చికిత్స కోసం రిఫర్ చేశారు. ఆర్థోపెడిక్స్ విభాగంలో 746 మందికి చికిత్స అందించగా, 83 మందిని తదుపరి వైద్యం కోసం ప్రభుత్వ ఆస్పత్రులకు పంపించారు. కంటి వైద్య విభాగంలో 1,229 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 216 మందిని మెరుగైన చికిత్స కోసం రిఫర్ చేయడంతో పాటు 1,006 మంది చేనేత కార్మికులకు కంటి అద్దాలు అవసరమని గుర్తించారు.ఆరోగ్య శిబిరాల్లో పాల్గొన్న చేనేత కార్మికులకు ఆరోగ్య పరిరక్షణ, జీవనశైలి మార్పులు, మధుమేహం , రక్తపోటు నియంత్రణ, కంటి సంరక్షణ, ఎముకల ఆరోగ్యం వంటి అంశాలపై వైద్య నిపుణులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఎం. మనోహర్, హ్యాండ్లూమ్ , టెక్స్ టైల్ శాఖ ఏడీ శ్రీనివాస్, స్పెషలిస్ట్ వైద్యులు, వైద్య సిబ్బంది , సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి యాదాద్రి భువనగిరి జిల్లాను ఆరోగ్య జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు.



## మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి:

**కుంభం కీర్తి రెడ్డికుట్టు,బ్యూటీ పార్లర్ శిక్షణ కేంద్రం ప్రారంభించిన కుంభం కీర్తి రెడ్డి**

*బీబీనగర్, మే 13 ప్రభాతవార్త:*

మహిళలు వృత్తి నైపుణ్యం, స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని కుంభం ఫౌండేషన్ చైర్మన్ కుంభం కీర్తి రెడ్డి అన్నారు. మండలంలోని రాయరావుపేట గ్రామంలో సర్పంచ్ బొర్ర రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు, బ్యూటీ పార్లర్ శిక్షణ శిబిరాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మహిళలే మూల స్తంభాలాంటివారని, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. మహిళలు స్వయం ఉపాధి పొందడానికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మహిళలు నైపుణ్యాన్ని సాధించి ఆయా రంగాల్లో నిలదొక్కుకోవాలన్నారు. సర్పంచ్ బొర్ర రమేష్ సొంత ఖర్చులతో ఉచితంగా శిక్షణ ఇప్పించడంతోపాటు, శిక్షణ అనంతరం మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు బ్యూటీ పార్లర్ కిట్లు అందించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగల్ రెడ్డి15, మాజీ ఎంపీటీసీ మన్నె బాల్ రాజు10 కుట్టు మిషన్లు తమవంతు సహకారంగా మహిళలకు ఇచ్చేందుకు ముందుకు రాగా వారికి సర్పంచ్ బొర్ర రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ బొర్ర సంతోష, మాజీ ఎంపిటిసి మన్నె బాలరాజు, మాజీ సర్పంచ్ కొమ్మిడి సుభాష్ రెడ్డి, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు రంగోల్ల సతీష్, రంగోల్ల వంశీ, ఉప సర్పంచ్ యర్కల శివ నాగరాజు గౌడ్, వార్డు సభ్యులు పాండాల వేదన హరిబాబు, బొర్ర సత్యలక్ష్మి ్మ వెంకటేష్, తిప్పర బోయిన జంగమ్మ జంగయ్య, ఎర్రంపల్లి ప్రకాష్, రొంపి ఆనంద్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రంగోల్ల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ బొర్ర గండయ్య, మాజీ ఉపసర్పంచ్ యర్కల ఎల్లయ్య గౌడ్, దేవస్థానం కమిటీ చైర్మన్ నవీన్ గుప్తా, మహిళా సంఘం అధ్యక్షురాలు యర్కల జ్యోతి, నాయకులు యర్కల సుదర్శన్ గౌడ్, తల్లెం సురేష్, గడ్డమీది సత్యనారాయణ, రొంపి పోశయ్య, నరసింహ్మా, యర్కల అంజయ్య, కలకొండ జయప్రకాష్, పాండాల సురేష్, బుర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాములోరి మహా పట్టాభిషేకం

**జానారెడ్డి, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి దూదిమెళ్ళ మురళీ కృష్ణమాచార్యులు, భద్రాచలం దేవస్థానం ఆస్థాన వేద పండితులు శ్రీ ఆనంద తీర్థ చార్యులు దాస సాహిత్య ప్రాజెక్టు విశేషాదికారి టిటిడి టి వి ఎన్ వి ప్రసాద్ తపతి సమతా మూర్తి రూప శిల్పి**

హాలియా, ప్రభాతవార్త, మే 13:

ప్రజల రక్షణ కొరకు దేవుడు అంతర్యామని చిన్న ఫోటో, విగ్రహం, గుడి, ఇంటిలోనైనా ఉండి ప్రజలను కాపాడుతాడని రామానుజ చిన్న జీయర్ స్వామి అన్నారు. హాలియాలో బుధవారం శ్రీ సీతా సమేత రామచంద్రస్వామి సామ్రాజ్య మహా



పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ దేవుడు మనకోసం ఆలయంలో విగ్రహరూపంలో ఉంటాడన్నారు. మన ఆరాధన అందుకోవడం కోసం రాముడు మన మధ్యనే ఉంటాడని మనకు ఎంత ప్రేమ ఉంటే అంత ప్రేమ చూపిస్తాడని దేవుడిపై ప్రేమ విశ్వాసంతో వివిధ కళారూపాలను ప్రదర్శిస్తూ ఇంత పెద్ద ఎత్తున హాజరైన మీకు మంగళాశాసనములు అన్నారు. ఉదయం పూజారుల ఆధ్వర్యంలో పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం భారీగా తరలివచ్చిన భక్తుల మధ్య సీతారామచంద్రస్వామి మహా పట్టాభిషేకం దూదిమల్ల కృష్ణమాచార్యులు



భద్రాచల దేవస్థానం వేల పండితుల ఆధ్వర్యంలో రాముని విశిష్టతను తెలియపరుస్తూ మహా పట్టాభిషేకాన్ని స్వామివారికి చిట్టిపోలు పద్మ యాదగిరి దంపతులు సమర్పించిన వెండి ఆభరణాలను అలంకరించి కనుల పండుగగా చేశారు. 1300 మంది భజన బృందాలకు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. శోభయాత్ర



అనంతరం మహిళలకు కుందూరు జానారెడ్డి సతీమణి సుమతి చేతుల మీదుగా చీరలను పంపిణీ చేశారు. తరలివచ్చిన సుమారు 5000 మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం పాలకమండలి సభ్యులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, రామాలయ చైర్మన్ మేడిపల్లి మోహన్ రావు, మిల్లర్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రరెడ్డి, వైస్ చైర్మన్ గౌని రాజ రమేష్ యాదవ్, కౌన్సిలర్లు కుందూరు

వెంకటరెడ్డి, చిట్టిపోలు శ్రీదేవి కరుణాసాగర్, చెరుపల్లి ముత్యాలు, వర్కాల సుధాకర్ రెడ్డి, బాలకృష్ణ, శేఖర్, రవీందర్, శ్రీనివాస్ గుప్తా, హనుమాన్ ప్రసాద్, చలమల వెంకట్ రెడ్డి, నరేష్, అరుణ, శోభ, రామేశ్వరీ, పూజారులు వెంకటాచార్యులు, రమణాచార్యులు, హేమంత్చార్యులు, భీష్మచార్యులు తదితరులు పాల్గొన్నారు. ఆధ్యాత్మిక నిలయంగా హాలియా, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి: ఆధ్యాత్మిక నిలయంగా హాలియాలోని దేవాలయాలు విరాజిల్లుతున్నాయని అందులో రామాలయం, ఆంజనేయస్వామి ఆలయంలో శోభయానంగా మహా పట్టాభిషేకం కనుల పండుగగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆధ్యాత్మిక ద్వారా వ్యక్తుల మధ్య క్రమశిక్షణతో మెలిగి జీవితంలో ఉన్నత స్థితికి చేరవచ్చు



అన్నారు. ఇంత పెద్ద ఎత్తున వివిధ గ్రామాల నుంచి మహిళలు ఇక్కడికి తరలివచ్చి తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఉత్సాహంగా వేడుకలో పాల్గొనడం విశేషం అన్నారు. సాయంత్రం స్వామివారి శోభయాత్ర ప్రధాని శ్రీ ఆనంద తీర్థ చార్యులు దాస సాహిత్య ప్రాజెక్టు విశేషాధికారి టీటీడీతో కలిసి ప్రారంభించారు. ఆనంద తీర్థ చార్యులు ధర్మ ప్రచారం కోసం విశేషంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.

## పినపాకలో ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయండి



తల్లాడ, మే 13, ప్రభాతవార్త

పినపాక గ్రామపంచాయితీకి త్వరలో మంజూరు చేసే ఇళ్ళకు ప్రాధాన్యత కల్పించాలని సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు ఎమ్మెల్యే దంపతులు మట్టా రాగమయి దయానంద్‌కు విజ్ఞప్తి చేశారు. బుధవారం హైద్రాబాద్‌లో ఉన్న ఎమ్మెల్యే దంపతులను వారి గృహంలో కలసి పినపాక పంచాయతీలో గృహాలు నిర్మించుకునే లబ్ధిదారుల సంఖ్య ఎక్కువ ఉందని, గతంలో పూర్తి స్థాయిలో ఇళ్ళు మంజూరు కాకపోవడంతో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ళ కోసం ఎదురు చూస్తున్నారని ఎన్నికల సమయంలో మీరు కూడా హామి ఇచ్చారని గుర్రం ఎమ్మెల్యేకు గుర్తు చేశారు. సానుకూలంగా స్పందించిన వారు ఇందిరమ్మ ఇళ్ళ మంజూరులో పినపాకకు అధిక ప్రాధాన్యత కల్పిస్తామని హామి ఇచ్చారు.

## వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

చెన్నారావుపేట, 13, ప్రభాతవార్త

చెన్నారావుపేటలో పిట్టల విజయ ప్రథమ వర్ధంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ పిట్టల కుమారస్వామి తల్లి విజయ ఏడాది క్రితం మృతిచెందగా ఆమె ప్రథమ వర్ధంతి వేడుకలు బుధవారం జరిగాయి.

## ప్రాథమిక దశలోనే నైపుణ్యతను పెంపొందించుకోవాలి



తల్లాడ, మే 13, ప్రభాతవార్త

వాలీబాల్ క్రీడాకారులు ఆటలో ప్రాథమిక దశలోనే నైపుణ్యతను పెంపొందించుకోవాలని వాలీబాల్ జిల్లా కోచ్ నాగరాజు కోరారు. స్థానిక వాలీబాల్ క్రీడా మైదానంలో క్రీడాకారులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా తల్లాడలో భవిష్యత్తులో వాలీబాల్ జట్టుకు గుర్తింపు తెచ్చేలా కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు గోవిందారెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో దారావత్ కృష్ణ, గోపాల్‌రెడ్డి, జివిఆర్, చల్లా వెంకటి, పెరిక శ్రీను, షేక్ మెహరాజు, తోట సంపత్, సురేష్, మనోజ్, అక్షయ్, అరుణ్, రవితేజ, యాసిన్ పాల్గొన్నారు.

## బంగారు పతకాలు సాధించిన బాలభారతి విద్యార్థులు

తల్లాడ, మే 13, ప్రభాతవార్త

స్థానిక బాలభారతి విద్యాలయం విద్యార్థులు భగవద్గీత కంఠస్థ ఆన్‌లైన్ పోటీలలో బంగారు పతకాలు సాధించారు. కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్‌లో గల గణపతి సచ్చిదానంద స్వామి పీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో కె. వేదార్య, వి. శ్యామ శతాక్షి, పి. కార్తికేయ, టి.గ్రీషిత, ఆర్. రాజి, వి. రామ్మోహన్‌రెడ్డి, ఆర్. రేష్మిత, కె. హేమాన్వితలు బంగారు పతకాలు సాధించిన వారిలో ఉన్నారని కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, డైరెక్టర్ కోటగిరి శ్రావణి, ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు, ఉపాధ్యాయులు సునీత తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎంఈఓ దామోదర ప్రసాద్ అభినందించారని తెలిపారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు: పూల మల్లేశం



హాలియా, ప్రభాతవార్త, మే 13:

ఆల్పాం సాగుతూ అధిక లాభాలు గడించవచ్చని పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ పూల మల్లేశం అన్నారు. బుధవారం అనుమల మండలం యాచారం గ్రామంలో పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ సంస్థ ఫామ్ ఆయిల్ మిల్లు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పూల మల్లేశం మాట్లాడుతూ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం 40 ఎకరాల భూమిని సేకరించామని తెలిపారు. నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన, అత్యంత వేగంగా కొనసాగిస్తున్నామని, ఈ మిల్లులో గంటకు 15 టన్నుల నుంచి 45 టన్నుల వరకు గానుగ సామర్థం ఉంటుందని వివరించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ మిల్లును నిర్మిస్తున్నామని, త్వరలోనే అన్ని పనులు పూర్తి చేసి ఉత్పాదన ప్రారంభిస్తామని తెలిపారు. ప్రస్తుతం నల్గొండ జిల్లాలో 15,500 ఎకరాల్లో ఆయిల్ పామ్ పంట సాగు జరుగుతోందని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, విస్తృత విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేసి అధిక లాభాలు పొందాలని ఆయన కోరారు. తెలంగాణలో ఆయిల్ పామ్ సాగును పెంచేందుకు ప్రభుత్వం కూడా ప్రోత్సాహం అందిస్తున్న నేపథ్యంలో, ఈ పరిశ్రమ రైతులకు మరింత తోడ్పాటునిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ టి. రమణ, తెలంగాణ రాష్ట్ర హెడ్ యాదగిరి, జిల్లా మేనేజర్ మధుసూదన్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జనగణన పై ప్రచార జా త



నిడమనూరు ప్రభాతవార్త మే 13

కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జనగణనలో బుధవారం నిడమనూరులో ప్రచార జాత కార్యక్రమం నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఈ సందర్భంగా మండల తాసిల్దార్ జంగాల కృష్ణయ్య మాట్లాడుతూ జన గణన కార్యక్రమంలో ఎ న్యూ మా రే టర్ ల కు ప్రజలు తగిన సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఆఫీజ్, సీనియర్ అసిస్టెంట్ మోహనకృష్ణ, జిపిఓ సైదులు, ధనపాల్ రెడ్డి గోవిందమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సొసైటీ గోదాములను సద్వినియోగం చేసుకోవాలి

చెన్నారావుపేట, మే 13, ప్రభాతవార్త

మండల రైతులు సొసైటీ గోదాములను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ అన్నారు. మండలంలోని పాపయ్యపేట,ముక్కుంపురం, ముదిగొండ పరిధిలో 50000 బస్తాల సామర్థం గల గోదాములను రైతుల ప్రయోజనార్థం ప్రారంభించారు. మార్క్ ఫెడ్ డిఎంతో మాట్లాడి రైతుల ఇబ్బందులను తొలగించేందుకు గోదాములను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ గోదాంలో రైతులు తమ మక్కజొన్నలను వేసుకోవాలని సూచించారు. మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో చెన్నారావుపేట మక్క లకొనుగోలు కేంద్రంలో కాంటాలైన మక్కలను గోదాంలో భద్ర పరచనున్నట్లు తెలిపారు. అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా తమ మక్క జొన్నలు తడవకుండా ఉండడం కోసం ఈ గోదాములను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేతిడి వీరారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,నాయకులు జున్నుతుల మహేందర్ రెడ్డి,ఇన్చార్జి సుమన్ రావు,సొసైటీ సీఈవో చిట్టె రవి, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా ఫౌండేషన్

### రూ.5,016 ఆర్థిక సహాయం అందజేత



**గుండాల, మే 13 ప్రభాతవార్త :** మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మానవత్వాన్ని చాటే కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆకుల బాలమణి కుటుంబాన్ని ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ మబ్బు మహేష్ స్వయంగా కలిసి పరామర్శించారు. గ్రామ పెద్దలు, ఫౌండేషన్ ప్రతినిధుల సమక్షంలో మృతురాలి కుటుంబానికి రూ.5,016 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మబ్బు మహేష్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చినా ఫౌండేషన్ తరఫున అండగా నిలుస్తామని తెలిపారు. సమాజంలో బాధలో ఉన్నవారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మణికంఠ ఫౌండేషన్ ఛైర్మన్ రణమల్ల శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ మటగజ్జ మల్లేష్, వార్డు సభ్యులు బుర్ర పురుషోత్తం, వైస్ ఛైర్మన్ బత్తిని భరత్, కోశాధికారి మలిపెద్ది విక్రమ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామ్ పీకే, సమన్వయకర్తలు మల్లెపాక పరశురామ్, మదన్ మోహన్, గొల్లపల్లి సురేష్, అల్వాల రాజు, గ్రామ పెద్దలు బుర్ర భిక్షం, నత్తి యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ బందెల ప్రమోద్, బందెల సోమయ్య, ఆకుల ఉదయ్, ఎర్ర యాదగిరి, శాఖపురం కుమార్, ఆకుల మల్లయ్య, బందెల నర్సింహా, ఎండి యాకూబ్ అలీ, ఎండి యూసుఫ్, నత్తి మారయ్య తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై సమగ్రమైన విచారణ చేయాలి

### యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏనుగు రఘుమారెడ్డి



**చిట్యాల రూరల్, మే 13, ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా వైద్య విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై సమగ్రమైన దర్యాప్తు చేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏనుగు రఘుమా రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీట్ యూజీ పరీక్ష 2026 పరీక్ష పేపర్ లీక్ ఘటనను నిరసిస్తూ బుధవారం చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 22 లక్షల మంది విద్యార్థులు ఈ నెల 3న జరిగిన నీట్ పరీక్షకు హాజరయ్యారని, నీట్ పరీక్ష ప్రశ్నపత్రాల లీకేజీ, అక్రమాలు బయట పడటంతో కేంద్ర ప్రభుత్వం ఈ పరీక్షను రద్దు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ ఘటన కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడే వరకు యువజన కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దామానూరి పృథ్వి, గ్రామశాఖ అధ్యక్షుడు దేశబోయిన లింగస్వామి, అందే చందు, చీమల సతీష్, ఆరూరి చందు, చిన్నం వెంకటేష్, కొండా రాజు, గోషిక అక్షయ్, దేవరపల్లి నవీన్, అందే బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధి పనులపై కేంద్ర బృందం ప్రశంసలు

### మహిళా సాధికారత, ఉపాధి కల్పన, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధిలో యాదాద్రి జిల్లా ముందంకేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ఉప కార్యదర్శి మునాయాస్మిన్





**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** జిల్లాలో కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి పథకాల అమలు తీరు ఆదర్శప్రాయంగా ఉందని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఉప కార్యదర్శి డాక్టర్ మూనా యాస్మిన్ పేర్కొన్నారు. జిల్లాలో అమలవు తున్న గ్రామీణ ఉపాధి హామీ, మహిళా సాధికారత, స్వయం ఉపాధి, గ్రామీణ రహ దారుల నిర్మాణం, ఆహార పదార్థాల తయారీ ఆధారిత ఉపాధి కార్యక్రమాల పురోగతిని పరిశీలించేందుకు ఆమె విస్తృత పర్యటన నిర్వహించారు. మూటకొండూరు గ్రామంలో గ్రామీణ రవాణా ఆధారిత జీవనోపాధి పథకం కింద నాంపల్లి భార్గవి గారికి అందించిన ఆటో ద్వారా ఆమె కుటుంబ జీవనోపాధి కొనసాగిస్తున్న తీరును పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కామ్బోజు ఉమ నిర్వహిస్తున్న చెక్క గానుగ నూనె తయారీ కేంద్రం, కారం మిల్లు, దీపాల వత్తుల తయారీ కేంద్రాలను సందర్శించి మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదుగుతున్న తీరు అభినందనీయమని తెలిపారు. మాటూరు గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కొనసాగుతున్న నర్సరీ అభివృద్ధి పనులు, మట్టి రహదారి నిర్మాణాలను పరిశీలించి గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ఈ పథకం సమర్థవంతంగా ఉపయోగపడుతోందన్నారు. అమ్మనబోలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్ల పనులను పరిశీలించి విద్యార్థులకు మెరుగైన పారిశుద్ధ్య సదుపాయాల కల్పన దిశగా జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను ప్రశం సించారు. గోలనుకొండ ప్రధాన రహదారి నుంచి కిషన్ గూడ వరకు, జీడికల్ నుంచి కొమ్మయిపల్లి వరకు నిర్మించిన తారు రహదారులను పరిశీ లించిన ఆమె గ్రామీణ రవాణా సౌకర్యాల అభివృద్ధికి ఈ పనులు ఎంతో దోహదపడతాయని తెలిపారు. గుండాల గ్రామంలో బుక్క పద్మ నిర్వహిస్తున్న పిండి మిల్లు, ఫెయిదా సుల్తానా నిర్వహిస్తున్న పసుపు, కారం మిల్లులను సందర్శించి మహిళల ఆర్థిక స్వావలంబనకు కేంద్ర ప్రభుత్వ పథకాలు బలమైన వేదికగా నిలుస్తున్నా యని పేర్కొన్నారు. గుండాల మండలంలోని అంబాల గ్రామంలో కాలువ పూడిక తీత పనులను పరిశీలించి అక్కడ పనిచేస్తున్న కార్మికులతో నేరుగా మాట్లాడి ఉపాధి అవకాశాలు, వేతనాలపై ఆరా తీశారు. ఆత్మకూరు మండలం సర్వేపల్లి గ్రామంలో నిర్మించిన మహిళా శక్తి భవనాన్ని సందర్శించి మహిళా సంఘాల కార్యకలాపాలపై ఆసక్తి కనబరిచారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలో నిర్మాణంలో ఉన్న జిల్లా సమాఖ్య భవన పనులను పరిశీలించిన అనంతరం మహిళా శక్తి భోజన శాలను సందర్శించి అక్కడ అందిస్తున్న సేవలను అభి నందించారు. తదుపరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని కలిసి జిల్లాలో అమలవు తున్న అభివృద్ధి కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు జిల్లాలో చేపడుతున్న నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారి టి. నాగిరెడ్డి మహిళా సంఘాలకు అందిస్తున్న సంక్షేమ, స్వయం ఉపాధి పథకాల వివరాలను సమగ్రంగా వివరించారు. ఈ కార్య క్రమంలో జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వాహక అధికారి శ్రీమతి శోభారాణి, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేష్, నవీన్, మూటకొండూరు, గుండాల, ఆత్మకూరు మండల అభివృద్ధి అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు,పాల్గొన్నారు.

## చెరువులను కాపాడండి..భవిష్యత్ తరాలకు నీరు నిల్వ చేయండి

**పాలకీడు, మే,13, ప్రభాతవార్త .**



తెలంగాణ రాష్ట్రంలోని చెరువులు, కుంటలు మరియు ప్రభుత్వ జల వనరులపై జరుగుతున్న ఆక్రమణలను అరికట్టాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హైడ్రా కమిషనర్, రెవెన్యూ శాఖ, ఇరిగేషన్, సి ఏ డి శాఖ, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ మరియు తెలంగాణ హైకోర్టు లీగల్ సర్వీసెస్ అథారిటీకి బుధవారం పాలకీడు మండలం శూన్యపహాడ్ గ్రామానికి చెందిన నల్లగొండ అరోరా లా కాలేజ్ విద్యార్థి నక్క శ్రీనివాస్ అత్యవసర ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు వ్యక్తిగత ప్రయోజనం కోసం కాకుండా, తెలంగాణ రాష్ట్ర ప్రజల భవిష్యత్ నీటి భద్రత, పర్యావరణ పరిరక్షణ మరియు ప్రభుత్వ జల వనరుల సంరక్షణ దృష్ట్యా ప్రజాప్రయోజన అంశంగా సమర్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఫిర్యాదులో తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ జీవన విధానానికి ప్రాణాధారమైన చెరువులు, కుంటలు, వాగులు మరియు ఇతర జల వనరులు రోజురోజుకు అక్రమ ఆక్రమణలకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చెరువులు కేవలం నీటి నిల్వ కేంద్రాలు మాత్రమే కాకుండా భూగర్భ జలాల పునరుత్పత్తి, వర్షపు నీటి నిల్వ, పశువులు పక్షులు వన్యప్రాణుల జీవనాధారం మరియు గ్రామీణ పర్యావరణ పరిరక్షణకు కీలకమని పేర్కొన్నారు.ప్రస్తుతం జరుగుతున్న ఆక్రమణల వల్ల భూగర్భ జలాలు తగ్గిపోవడం, రైతులు సాగునీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కోవడం, పశువులు మరియు వన్యప్రాణులకు తాగునీటి సమస్యలు ఏర్పడడం, వర్షాకాలంలో వరద ముప్పు పెరగడం వంటి తీవ్రమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ భూములు అక్రమంగా వ్యక్తుల ఆధీనంలోకి వెళ్తుండడం వల్ల భవిష్యత్ తరాలకు తీవ్రమైన నీటి సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ ప్రధాన లక్ష్యం చెరువుల పునరుద్ధరణ మరియు పరిరక్షణ అయినప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో అధికారుల నిర్లక్ష్యం మరియు స్థానిక ప్రభావశీలుల జోక్యంతో చెరువుల యఫ్టియల్ ఫుల్ ట్యాంక్ మరియు బఫర్ జోన్ ప్రాంతాలు ఆక్రమణకు గురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చెరువులపై ప్రత్యేక సర్వే నిర్వహించడం, ఎఫ్ టి ఎల్ మరియు బఫర్ జోన్‌లను అధికారికంగా గుర్తించడం, ఆక్రమణలను తొలగించడం, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవడం, ప్రతి జిల్లాలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం, డ్రోన్ సర్వే మరియు జి ఐ ఎస్ మ్యాపింగ్ ద్వారా చెరువుల సరిహద్దులను డిజిటల్ రికార్డులుగా భద్రపరచడం వంటి పలు కీలక డిమాండ్లను ఆయన ప్రభుత్వానికి సూచించారు. .అదేవిధంగా గ్రామ స్థాయిలో చెరువుల పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, జల వనరుల రక్షణ కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ మరియు ఫిర్యాదు వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు.

## నేటి నుండి గుండ్లపహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలు

**పాలకీడు మే,13, ప్రభాతవార్త**



పాలకీడు మండలంలోని గుండ్లపహాడ్ గ్రామ శివారులోని జాన్ పాక్ షహీద్ హాజరత్ సయ్యదినా షేక్ ముస్తాఫా,షా,ఖాదరి ఉర్సు ఉత్సవాలు, మూడు రోజుల పాటు జరగనున్నాయి. 502, సంవత్సరాల పాత దర్గాలో గంధం మహోత్సవం ఈ తేదీలలో నిర్వహించడం జరుగుతుంది.మొదటి రోజు 14/5/2026. రాత్రి 11 గంటలకు గుసుల్ ప్రారంభం. రెండవ రోజు 15/05/2026, ఉదయం ఏడు గంటలకు, దర్గా నుండి గంధం ప్రారంభం అయ్యి గుండ్లపహాడ్, దేవ్లాతండా, రాఘవపూరం, అలింగాపురం, తిరువీధుల్లో నందు గంధం తిరిగి మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు దర్గా షరీఫ్ మీద గంధం ఎక్కించడం జరుగుతుంది. మూడవ రోజు 16/05/2026, న శనివారం రాత్రి 7 గంటలకు దీపారాధనతో ఈ ఉర్సు ఉత్సవాలు కార్యక్రమం ముగింపు జరుగుతుంది. ఇట్టి కార్యక్రమం గురువు రహమత్ అలీషా ఖాదరి ఆయన పెద్ద కుమారుడు సయ్యద్ హుస్మాన్ భాష, అధ్యక్షతన జరిపించడం జరుగుతుంది. కావున బాబా గారి ఉర్సు ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లించుకొని గంధం మహోత్సవం తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి వెళ్లగలరని దర్గా ముజావార్ సయ్యద్ హుస్మాన్ భాష పత్రిక ప్రకటనలో ద్వారా తెలిపారు.

## శ్రీ శ్రీ మహాలక్ష్మీ నారాయణస్వామి మాస కల్యాణ మహోత్సవం

నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 13

నార్కట్పల్లి మండలం గ్రామ శివారులోని అనంత స్వర్ణ గిరి శ్రీ పట్టాభి సీతారామ చంద్రస్వామి మరియు శ్రీ మహాలక్ష్మి దేవి అమ్మవారి దేవాలయాలు నిత్యం ఆధ్యాత్మిక కార్యక్రమాలతో అలరారుతున్నాయి. ప్రతినిత్యం సీతారామచంద్రస్వామి, మహాలక్ష్మి అమ్మవారి సన్నిధులలో అభిషేకములు, కళ్యాణోత్స వములు, కుంకుమార్చనలు అంగరంగ వైభవంగా నిర్వహింపబడుతున్నాయి. కార్యక్రమాలలో భాగంగా ఈనెల 15 వైశాఖమాసం త్రయోదశి రోజు శ్రీ శ్రీ మహాలక్ష్మీ నారాయణస్వామి వారి మాస కల్యాణోత్స వం నిర్వహించనున్నామని, భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల అనుగ్రహం పొందాలని ఆలయ వ్యవస్థాపకులు శ్రీరామదాసు సేవా సమితి అధ్యక్షులు ఉంద్రా లింగారెడ్డి భాగ్యమ్మ దంపతులు కోరారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేస్తున్నామని,ఆసక్తి గలవారు కార్యక్రమంలో భాగస్వాములు కాగలరని వారు కోరారు. మరి నీ వివరాలకు 9849383621 చరవాణి పై సంప్రదించాలని తెలిపారు.

## తెలంగాణ ఐసెట్ 2026 తొలి రోజు పరీక్షలు విజయవంతం

నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 13

తెలంగాణ ఐసెట్ 2026 తొలి రోజు పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించినట్లు కన్వీనర్ ఆచార్య అల్వాల రవి ప్రకటించారు. ఉదయం సెషన్‌లో ప్రశ్నాపత్రం సెట్ కోడ్ "ఏ " ను ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఉన్నత ప్రమాణాలతో అత్యంత పారదర్శకంగా సెట్ నిర్వహణకు చర్యలు తీసుకోవడంతో పాటు సూక్ష్మస్థాయిలో పర్యవేక్షణ సైతం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సెట్ నిర్వహణలో ప్రతి విశ్వవిద్యాలయానికి బాధ్యతలను ఇవ్వడం ద్వారా సామర్థ్యాల పెంపు మరియు భాగస్వామ్యం పెంపొందుతుందన్నారు. తొలి సెషన్‌కు మొత్తం 18,783 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, 16,965 మంది హాజరయ్యారు. 1,818 మంది గైర్హాజరయ్యారు. దీంతో హాజరు శాతం 90.3 గా నమోదైంది. పరీక్షను మొత్తం 69 కేంద్రాల్లో నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్న సెషన్‌లో మొత్తం 18,712 మంది అభ్యర్థులు నమోదు కాగా, 17,122 మంది పరీక్షకు హాజరయ్యారు. 1,590 మంది గైర్హాజరయ్యారు.



ఈ సెషన్‌లో హాజరు శాతం 91.5 గా నమోదైంది. తొలి రోజు 37495 మంది విద్యార్థులకు తాను 34087 (90.09 ) మంది హాజరైనట్లు, 3487 మంది గైర్హాజరైనట్లు కన్వీనర్ తెలిపారు. రెండో ప్రశ్నాపత్రం సెట్ కోడ్ "ఈ" ను తెలంగాణ ఐసెట్ 2026 వైస్ చాన్స్‌లర్ మరియు చైర్మన్ ప్రొఫెసర్ ఖాజా ఆల్తాఫ్ హుస్సేన్ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాలా పురుషోత్తం, సెక్రటరీ ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. అంజిరెడ్డి తదితరులు పాల్గొని పరీక్షల నిర్వహణను సమీక్షించారు. తెలంగాణ ఐసెట్ 2026 తొలి రోజు పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ, ప్రశాంత వాతావరణంలో సాఫీగా పూర్తయ్యాయని అధికారులు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

### రైతులను గోసపెడుతున్న ప్రభుత్వం



**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 13** చెప్పండి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీలు లేక రైతులు రోజుల తరబడి ఎదురుచూస్తున్నారని కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని నకరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. బుధవారం నార్కట్ పల్లి మండలంలోని షాపల్లి, నెమ్మాని గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అమ్మిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, సకాలంలో కాంటాలు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కొనుగోలు కేంద్రాల్లో లారీలు అందుబాటులో లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,రోజులు తరబడి కొనుగోలు కేంద్రాల వద్దే పడిగాపులు కాస్తున్న పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ధాన్యం తడవకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసి, ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఒకవైపు రైతుల ప్రభుత్వం అంటూనే వారిని దోష పెడుతున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, కొండూరు శంకర్, మేకల రాజిరెడ్డి, నరసింహ, స్థానిక నాయకులకు, రైతులు ఉన్నారు.

## నీట్ వ్యవహారంపై కేంద్రంపై ఎన్ ఎస్ యు ఐ నేత ఆగ్రహం

నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 13



నీట్ పరీక్ష నిర్వహణలో జరుగుతున్న అవకతవకలపై మహాత్మగాంధీ యూనివర్సిటీ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఆడవత్ సర్దార్ నాయక్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.గత 10 సంవత్సరాలలో ప్రశ్నాపత్రాల లీకేజీలు పదేపదే జరుగుతున్నాయని, ఇది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడటమేనని ఆయన ఆరోపించారు. పరీక్షలను సక్రమంగా నిర్వహించలేకపోతే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ( ఎన్ టి ఏ)ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు."వన్ నేషన్ వన్ ఎలక్షన్" అంటూ ప్రచారం చేస్తున్న ప్రభుత్వం "వన్ నేషన్ వన్ ఎగ్జామ్"ను సక్రమంగా నిర్వహించలేకపోతుంది" అని ఆయన విమర్శించారు. విద్యార్థుల కష్టాలు, తల్లిదండ్రుల ఆందోళనలు కేంద్రానికి కనిపించడం లేదని అన్నారు.కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ స్కామ్‌కు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే దేశ యువత ప్రభుత్వం ను క్షమించదని హెచ్చరించారు. అలాగే ప్రధాని నరేంద్ర మోడీ వెంటనే స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. లేదంటే ఈ అంశం దేశవ్యాప్తంగా పెద్ద ఉద్యమంగా మారే అవకాశం ఉందని తెలిపారు.

## పచ్చని చెట్ల నీడలో.. బాలల ఆటల సందడి

### ప్రకృతి ఒడిలో వేసవి శిక్షణ శిబిరం

### పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### : ఎంఈఓ అంబటి అంజ య్య



**కట్టంగూర్, మే 13, ప్రభాతవార్త,** వేసవి భానుడు భగభగమంటున్న వేళ, ఆ పచ్చని చెట్ల నీడ విద్యార్థులకు ఆటస్థలంగా మారింది. వేసవి శిక్షణ కార్యక్రమం లో భాగంగా విద్యార్థిని విద్యార్థులు చెట్ల నీడలో ఆనందంగా క్రీడల్లో పాల్గొంటూ సందడి చేసిన దృశ్యం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. మండుటెండలు తీవ్రంగా ఉన్నప్పటికీ, ప్రకృతి ప్రసాదించిన చల్లని వాతావరణం లో విద్యార్థులు ఉత్సాహంగా ఆటలాడుతూ ప్రకృతితో మమేకమయ్యారు. ఆహ్లాదాన్ని పంచిన ప్రకృతి.... ప్రకృతి మనకు ఎంత ప్రశాంతతను, ఆహ్లాదాన్ని అందిస్తుందో ఈ సన్నివేశం సాక్ష్యంగా నిలిచింది. చెట్లు కేవలం నీడను మాత్రమే కాకుండా, మనసుకు హాయిని, శరీరానికి చల్లదనాన్ని అందిస్తాయని విద్యార్థుల ఆనందాన్ని చూస్తుంటే అర్థమవుతోంది. పచ్చని చెట్ల మధ్య విద్యార్థులు కేరింతలు కొడుతూ ఆడుకుంటున్న దృశ్యం పర్యావరణ పరిరక్షణ యొక్క ఆవశ్యకతను చాటిచెప్పింది. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత: ఈ సందర్భంగా కట్టంగూర్ మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) అంబటి అంజయ్య మాట్లాడుతూ.. ప్రకృతి వైభవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు కొంక ఆందోని, మహమ్మద్ అబ్దుల్ గఫూర్ తదితరులు పాల్గొని విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**కట్టంగూర్, మే 13, ప్రభాతవార్త,** వేసవి ఎండల తీవ్రతతో అల్లాడు తున్న ప్రజలకు లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ అండగా నిలిచింది. బుధవారం మండల కేంద్రంలో క్లబ్ ఆధ్వర్యంలో సుమారు 300 మంది బాటసారులకు, స్థానికులకు చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్ కుమారుడు రెడ్డిపల్లి శ్రీనివాస్ పుట్టినరోజును పురస్క రించుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆడంబరాలకు పోకుండా సామాజిక బాధ్యతతో ఎండలో ప్రయాణించే వారికి మజ్జిగ అందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, ట్రెజరర్ పోగుల రాములు, ఉపాధ్యక్షుడు కల్లూరి వెంకటేశ్వర్లు,సభ్యులు మంగదుడ్ల శ్రీనివాస్, శ్రీపాద నందకుమార్, బొడ్డుపల్లి వెంకన్న, గోషిక ఉమాపతి, జెల్లా అశోక్, ఆర్ఎంపీ వైద్యులు సి.హెచ్. నరసింహ, చిట్టిపోలు మురళి, బొడ్డుపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### మండల తహశీల్దార్ ఏ.పుష్పలత

**కట్టంగూరు, మే 13, ప్రభాతవార్త,** మండలంలో ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియను రెవెన్యూ అధికారులు ముమ్మరం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని ఉన్నతాధి కారులు ఆదేశించడంతో, కట్టంగూరు మండల తహశీల్దార్ ఏ. పుష్పలత బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. మండల పరిధిలోని పిట్టంపల్లి గ్రామంలో గల మణిసాయి రైస్ మిల్లును, నకిరేకల్ మండలం లోని నెల్లిబండలోని రైస్ మిల్లులను సందర్శించారు. పిట్టంపల్లి ఐకేపీ కేంద్రం నుండి ధాన్యంతో వచ్చిన లారీలను మిల్లు వద్ద అన్‌లోడింగ్ చేస్తున్న తీరును ఆమె స్వయంగా పర్యవేక్షించారు. లారీల రాక, అన్‌లోడింగ్ సమయం, మిల్లులో నిల్వ సామర్థం గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పుష్పలత మాటాడుతూ రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పేరుకు పోకుండా తక్షణమే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేసుకోవాలని, ఎక్కడా లారీలు వేచి ఉండకుండా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా ఐకేపీ కేంద్రాల నుండి వచ్చే ధాన్యం విషయంలో నిర్లక్ష్యం వహించరా దని మిల్లు నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, మిల్లు ప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.



